RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 346, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 21 - మార్చి - 2026 , వెల రూ.5/-

### ఇది నిరుద్యోగులను వంచించడమే..

## చంద్రబాబుది పచ్చి మోసం


2లో

- ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్
- "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉంది
- ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...


2లో

రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు

మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు

ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు

## వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం కొనసాగుతుండగానే... బీఆర్ఎస్ వాకౌట్



- ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం
- ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి


2లో

## జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి అన్యాయం చేశాడు వైఎస్ విజయమ్మ సంచలన ప్రకటన

- కుటుంబ ఆస్తుల పంపకాలపై పూర్తి స్పష్టతనిస్తూ ఆమె ఓ అడ్వొకేట్ నోటీస్ విడుదల
- "2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే
- ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగ లేదు
- ఎంఓయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవే

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

## రూ 3,24,234 కోట్లతో బడ్జెట్

- ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
- 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు




హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం మిగతా..2లో

## గ్యాస్ ధరలపైభారీ ఎఫెక్ట్..




ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హార్మూజ్ జలసంధి లో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను మిగతా..2లో



## కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు

నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం

ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల

ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ

అమరావతి: ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన మిగతా..2లో

## కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..

### బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ తపన

ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయి

2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు

ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంది




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను మిగతా..2లో

## చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారు

18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది?

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కింది

చంద్రబాబుపై రోజా నిప్పులు.. బీఆర్ నాయుడుపై విమర్శలు



హైదరాబాద్: ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. మిగతా..2లో

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

### మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

- ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల
- మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం
- 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దాం
- 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాల ప్రదానం



అమరావతి: ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన మిగతా..2లో

## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

- అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటాం
- శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు



- రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు



2లో

## శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ పురస్కారం

విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం

లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటన

హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రఖ్యాత స్కైట్రాక్స్ సంస్థ నుంచి 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా & సౌత్ ఏషియా 2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది)

# ‘అల్లాహు అక్బర్‘

ఖమ్మం, నేటి శుభోదయ ::: సహరీ, ఇఫ్తార్, ఖురాన్ పఠనం, తరావీహ్ నమాజు సలతో సహనశీలత, కృతజ్ఞతాభావం కలుగుతాయి. మండే ఎండల్లో రోజా పాటించడాన ఆకలిని తట్టుకునే సహనం అలవడుతుంది. ‘ఓ అల్లాహ్ ఇదంతా నీ కృపాకటాక్షాలతోనే సాధ్యం, నీరు వేలవేల కృతజ్ఞతలు, ‘ అంటూ ‘అల్లాహు అక్బర్‘ నినాదాన్ని బిగ్గరగా పరిస్తూ ఈద్గాహ‌కు చేరుకుంటారు. ‘తబబ్బలల్లాహు మిన్నా వ మిన్ కుమ్,అంటూ వేడుకుంటారు. రంజాన్ ఆరాధనలను అల్లాహ్ స్వీకరించాలనే విన్నపం అది. నెల రోజుల రంజాన్ ఉపవాసాలు దిగ్విజయంగా పూర్తిచేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపే శుభసందర్భమే ఈదుల్ ఫిత్ర పర్వదినం. ఈద్గాహ్ మైదానానికి చేరుకుని అల్లాహ్ ఘనతను చాటిచెప్పే ముస్లిముల హృదయాలు పులకించిపోతాయి. ‘ఓ అల్లాహ్,మేము 30 దినాలు పాటించిన రంజాన్ రోజాలు, సమాజులు, సహారీ, ఇస్తారు అన్నీ నువ్వు పెట్టిన భిక్షే అంటూ ఆనంద బాష్పాలు రాల్చే శుభఘడియలు. రంజాన్ నెలలో అల్లాహ్ కు ఇచ్చిన వాగ్దానాలు మిగిలిన పదకొండు నెలలూ ఆచరణకు నోచుకోవాలని ఆశిస్తారు. ఈ స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగించే భాగ్యాన్ని ఇవ్వమని విన్నవించుకుంటారు. రెండు రకాల షుక్రానా నమాజు చేస్తారు. ఈ రంజాన్ నుంచి మళ్లీ వచ్చే రంజాన్ వరకూ స్వర్గాన్ని ఉపవాసకుల




కోసం ముస్తాబు చేస్తారు. అలాంటి పండుగను మరోసారి ఇచ్చినందుకు అల్లాహ్ కు షుక్రియా తెలియజేస్తారు.రంజాన్ ప్రత్యేక రోజుల్లోనే కాదు, ఏడాదంతా ఇలానే జీవించేలా ఆశీర్వదించమని అల్లాహిను వేడుకుంటారు. “నెలంతా ఎన్ని ఆరాధనలు, మరెన్ని పుణ్యకార్యాలు నిర్వహించినా వాటిపట్ల మాకు రవ్వ గర్వం కలగకూడదు. పాటించిన ఉపవాసాలు, పఠించిన ఖురాన్, రాత్రి వేళల్లో నిద్రను త్యాగంచేసి ఆచరించిన నమాజులు, జకాత్, ఫిత్రా దానాలను కారుణ్యంతో స్వీకరించు ప్రభూ, మా శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని ‘ప్రసాదించు‘ అని వేడుకుంటారు. నమాజు తర్వాత ఒకరికొకరు ‘ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. పరస్పరం ఆలింగనం చేసుకుని ప్రేమను చాటుకుంటారు.

### అందరి పండుగ

ఈదుల్ ఫిత్ర పండుగ నాడు ముస్లిమ్ లందరూ తమ స్థాయికి తగినట్లు ఉన్నంతలో గొప్పగా వేడుక చేసుకుంటారు. ఇంటిల్లి పాదీ కొత్తబట్టలు ధరించడం, అత్తరు పరిమళాలను పులుము కోవడం ప్రవక్త సంప్రదాయంగా భావిస్తారు. షీర్ ఖుర్మా పాయసాన్ని దగ్గరి బంధువులు, మిత్రులు, ఇరుగుపొరుగు వారికి అందించి ఆత్మీయతను చాటుకుంటారు. తమకు అల్లాహ్ అనుగ్రహించిన భాగ్యాలను అందరితో పంచుకోవాలన్నది ప్రవక్త -బోధన పిత్రా, జకాత్ దానాలతో నిరుపేదలు సైతం పండుగను సంతోషంగా చేసుకుంటారు. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఫిత్రా దానాన్ని లెక్కించి పేదలకు పంచాలన్న ప్రవక్త సూక్తిని పాటిస్తారు. ఇవ్వదగిన స్థితిలో ఉండి కూడా ఫిత్రా చెల్లించకపోతే ఉపవాసాలు అల్లాహ్ స్వీకరణకు, నోచుకోవు అన్నది ప్రవక్త హెచ్చరిక.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలంటూ పాదయాత్ర చేస్తున్న నరసిశీహం



పెనుగంచిప్రోలు, రాథోడ్, మార్చి 20 :: తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశల చాటి ప్రతి తెలుగు వాడి గుండెలో నిలిచిపోయిన మహా మనిషి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు. కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా లో 33 రోజుల నుండి సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన పి ఎల్ నరసింహం పాదయాత్ర చేసుకుంటూ శుక్రవారం పెనుగంచిప్రోలు కు చేరుకున్నారు. వారికి గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు స్వాగతం పలికినారు శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్, గుగులోతు రమేష్ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నలపనేని కొండ, బోవనారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ మండల అభివృద్ధికి 1.30 కోట్ల నిధులు మంజూరు

**ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



నేటి శుభోదయ వికారాబాద్ 20మార్చి :వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉగాది కానుకగా కోటి ముప్పై లక్షల రూపాయల (1.30 కోట్లు) నిధులు మంజూరు చేశారు. మాజీ శాసన సభ్యులు, బీజేపీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ కే.ఎస్ రత్నం చొరవతో ఈ నిధులు ఎన్‌జిఆర్ఐ మరియు ఎంపీ నిధుల ద్వారా విడుదలయ్యాయి.గ్రామాల్లో రోడ్ల నిర్మాణం సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులను ప్రారంభించేందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రత్నం గ్రామాల పర్యటనకు రానున్నట్లు మండల బీజేపీ నాయకులు వెల్లడించారు.ఈ నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజలు, నాయకులు బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్జాల్ లో చలివేంద్రం ప్రారంభోత్సవం

**-మానవసేవయే మాధవసేవ! ప్రజలందరికీ ఉగాది పండగ శుభాకాంక్షలు**

**-వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభం**

**-బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు)**




నేటిశుభోదయ: తలకొండపల్లి:మానవసేవయే మాధవసేవ ఉగాది పండగ సందర్భంగా వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించిన తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు),రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై వేసవికాలం వస్తుండడంతో బాటసారిలకు దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.గురువారం ఉగాది పండుగ కావడంతో ఉగాది పచ్చడితో ప్రారంభించడం జరిగింది.తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో డబ్బు సంపాదనతో మానవ విలువలు కోల్పోతున్న సందర్భంగా మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా ఉగాది పండగ సందర్భంగా వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించిడం జరిగింది. ఈ పుణ్య కార్యక్రమానికి హాజరైన ప్రముఖులకు, నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివ విజయ్ కుమార్,అంబాజీ,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, ఎండి,ఆజిజ్, ఎం డి,ఆరిఫ్,ఎం డి అబ్బాస్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్ ,యాదగిరి,సుధాకర్,రాము,విష్ణు, రాజు,మహేష్,కుమార్,రాఘవేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన “త్రివేణి“ డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి పాఠశాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదర సోదరీమణులకు అత్యంత పవిత్ర మాసమని,ఆకలిని త్యాగాన్ని అర్థం చేసుకుంటూ దైవానికి దగ్గరయ్యేలా చేస్తుంది అని, అలాగే సమాజంలో శాంతి సోదర భావాన్ని, పరమత సహనాన్ని పెంపొందిస్తుందని, ఈ మాసంలో చేసే రోజా, దానధర్మాల వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనం చేకూరుతుందని తెలియజేస్తూ ముస్లిం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా ఖురాన్ ఆవిర్భవించిందని, నెలరోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించి, దైవ ప్రార్థనలు దానధర్మాలు చేస్తూ ఆత్మీయతను, క్రమశిక్షణ




పెంపొందించుకుంటారని, చివరి రోజు నెలవంకను చూసి ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) జరుపుకుంటారని, పండగ రోజు రుచికరమైన సేమియా (షేర్ కుర్మా) అందరికీ పంచుతూ ఒకరికొకరు ఆలింగనాలు చేసుకుంటూ, ఆత్మీయత చాటుతూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ, ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్ అని,ఈ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్, బిఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల 32 వ డివిజన్ లో పార్టీ డివిజన్ అధ్యక్షులు నన్నే పఠాన్ అద్యక్షతన జరిగిన రంజాన్ తో ఫా కిట్ ల పంపిణీ కార్యక్రమం లో ఆయన అతిధి గా పాల్గొని కోట్లను 50 మందికి పంపిణీ చేశారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో విశిష్ట మైనదని అన్నారు.ప్రతీ ఒక్కరూ మానవాళి సుఖశాంతులు కోసం ప్రార్థనలు చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నామవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## - జాతీయోద్యమ అమరవీరుల సంస్మరణ దినోత్సవం విజయవంతం చేయాలి

**- జిల్లా, మండల కేంద్రాల్లో సభలు జయప్రదం చేయండి**

**- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మార్చి 23 దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయోద్యమ అమరవీరుల సంస్మరణ దినోత్సవం విజయవంతం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది.శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన ఖమ్మం జిల్లా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం లో ఖమ్మం జిల్లా లో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ అమరత్వం పొందిన మార్చి 23 న జాతీయోద్యమ స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వలసవాద, సామ్రాజ్యవాద అనుకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం లో రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యం కావాలని సమావేశం కోరింది, వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతి జరపాలని కోరారు, ఖమ్మం జిల్లా లో వెంటనే మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. రైతు భరోసా విడదల వారిగా కాకుండా ఒకే దఫా రైతు బ్యాంకు ఖాతా లకు జమచేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం లో బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాట్టి రమేష్, కోలేటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, మేరగు సత్యనారాయణ, మలీదు నాగేశ్వరరావు,ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ ఐక్యతకు నిదర్శనం ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ సీతా రామాంజనేయ దేవస్థాన ఆలయ కమిటీని గ్రామ సర్పంచ్ బొజ్జ సంతోష శ్రీశైలం గారి ఆధ్వర్యంలో ఘనంగా మరియు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమం భక్తి వాతావరణంలో, గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించబడింది. కమిటీ గౌరవాధ్యక్షుడిగా బొజ్జం శ్రీశైలం యాదవ్‌ను ఎంపిక చేయగా, అధ్యక్షుడిగా పిల్లి అమరేష్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శిగా కడియాల శేఖర్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గంప శ్రీనివాస్ గుప్తా, గంజాయి దశరథం, తలసాని రమణారెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా గుంటి కుమార్, ఢిల్లీ బాలు, మంగలి మహేష్, తిరుమని రాజేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. కోశాధికారిగా కుమ్మరి రాములు నియమితులయ్యారు. సభ్యులుగా తలసాని భూపాల్ రెడ్డి, చాకలి రాములు, పిట్టల అంజయ్య, తలసాని ప్రవీణ్ రెడ్డి, పులిమామిడి నగేష్, కడియాల యాదయ్య,

గంజాయి రామచంద్రి, తిమ్మగల అంజయ్య తదితరులు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో తలసాని పవన్ కుమార్ రెడ్డి, పోలేమోని సతీష్, బైకాని శేఖర్, భోగ కుమార్, భోగ శ్రీకాంత్, భోగ శ్రీను, పిట్టల బాలరాజ్, భోగ మల్లేష్, దొబ్బల కృష్ణయ్య, మంచే కృష్ణయ్య, కడియాల అంజయ్య, తిమ్మగల రామచంద్రి, పిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు. కొత్త కమిటీ ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీ.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు. అలాగే మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయం, వృత్తి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ (ఓనర్ కమ్ డ్రైవర్) పథకం కింద సబ్సిడీతో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు కార్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా తాను ఎంపీ గా గెలిచిన రెండు సార్లు కూడా 15వ, 17వ లోక్ సభల్లో మైనార్టీల సమస్యలు పైన మాట్లాడటం తో ముస్లిం రిజర్వేషన్స్ విషయమై నాటి కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తీర్మానం ఆమోదించాలని పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసానని నామ గుర్తు చేసారు. నాటి బీఆర్ఎస్ పాలన లో మసీదుల అభివృద్ధి, దర్గాల సంరక్షణ, హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకున్నారని నామ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నామ తెల్పడంతో పాటు రంజాన్ పర్వదినం ప్రతి ఇంట ఆనందం, ఆరోగ్యం, శాంతి, సంపద, శుభ ఫలితాలు నింపాలని నామ ఆకాంక్షించారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**లంకా లక్ష్మీకాంత్ రెడ్డి**



నేటి శుభోదయ వికారాబాద్ 20 మార్చి : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా 22వ వార్డు ప్రజలకు మరియు వికారాబాద్ పట్టణ వాసులకు లంకా లక్ష్మీకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మనకు శాంతి, సహనం, దాతృత్వం వంటి గొప్ప విలువలను నేర్పించే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సమాజంలో సహానుభూతి మరియు సేవాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తారని ఆయన అభినందించారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ, అందరూ ఐక్యతతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.రంజాన్ పండుగ మన సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరచాలని, అందరికీ శాంతి మరియు సంతోషాలను తీసుకురావాలని లంకా లక్ష్మీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక రైళ్లను నడపాలి



కారేపల్లి, నేటి శుభోదయ ::: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం లో ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలి.ప్రతిఏటా శ్రీరామనవమి రోజున భద్రాద్రి సీతారాములవారి కళ్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం కూడా ఆనవాయితీగా వస్తుంది.అంతే కాకుండా సీతారామ కళ్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరామచంద్రుడికి కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా ఈ పట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా హాజరవుతారు.ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ సీతారామ కళ్యాణం, శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు.భద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉండగా ఈ స్టేషన్ వరకు రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగ్పడుతుండగా ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయం.దీనితో ఈ వేడుకలకు హాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గంగానే భద్రాచలం చేరుకుంటారు.ఈ సంవత్సరం అయినా రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీరామనవమి, 28వ తేదీ జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని భక్తులు కోరుతున్నారు.సికింద్రాబాద్-భద్రాచలం రోడ్ విశాఖపట్నం- భద్రాచలం రోడ్డు తిరుపతి-భద్రాచలం రోడ్డు బల్లార్షా-భద్రాచలం రోడ్డు మధ్య వయా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

## కార్మిక, వ్యవసాయ, ప్రజామోగ్యం లేని బడ్జెట్ సంక్షేమాన్ని విస్మరింస్తున్న నాయకులు

**సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్**



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం.(నేటిశుభోదయ)మార్చి 20.:సిరికొండ మండలంలో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతు కార్మిక సంక్షేమమే తమధ్యేయమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్లో నామ మాత్రపు నిధులు కేటయించి చేతులుదులుపుకున్నది అన్నారు. బీడీ కార్మికులుతో పాటు లక్షల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం కార్మిక సంక్షేమనికి ఎదురు చూస్తుంటే ప్రభుత్వం ఇలా వ్యవహారించడం సరైంది కాదన్నారు. బడ్జెట్ లో 998 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు. రైతే దేశనికి అన్నదాత అని చెప్పి వ్యవసాయ రంగానికి నిధులు మాత్రం పెంచకుండ హారకోర కేటాయించడం సరియైన పద్ధతి కాదన్నారు. కేవలం 23,179 కొట్లు కేటాయించరన్నారు. రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వారికిచ్చే నిధుల్లో పెంచకపోవడం ఏం పద్ధతి అన్నారు. అలాగే వైద్యం పట్ల ప్రభుత్వం బడ్జెట్లో చిన్న చూపే కనిపిస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే వైద్యం పడకేసిందని సరియైన నిధులు కేటాయించకపోతే వైద్యఅసేవలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజా ఆరోగ్యంకు 13,679 కోట్లు కేటాయించారు అన్నారు. వ్యవసాయ రంగానికి ఏది ఏమైన కార్మిక రంగానికి, వ్యవసాయ రంగానికి, ప్రజ వైద్యనికి ఆశజనకంగా లేదు అని, ప్రజలు ఆమోదించరు అన్నారు. సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, మండల నాయకులు బి.కిశోర్, ఈ.రమేష్, ఎస్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పేరుతో హాస్టల్ విద్యార్థులపై బలవంతపు నిర్ణయాలా.అధికారుల నిర్లక్ష్యమా..



నేటి శుభోదయ వికారాబాద్ 20మార్చి :ఉగాది పండుగ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని సాకేత్ నగర్‌లో ఉన్న బీసీ బాలికల వసతి గృహం1లో విద్యార్థుల పరిస్థితి గురించి కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, పండుగకు ముందు రోజుల్లో తమ స్వగృహాలకు వెళ్లాలని హాస్టల్ వార్డెన్ స్థాయిలో సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సూచనలు అధికారిక ప్రభుత్వ ఆదేశాల ఆధారంగా ఇచ్చారా, లేక స్థానిక స్థాయిలో తీసుకున్న నిర్ణయాలా అన్నది స్పష్టంగా తెలియకపోవడం గమనార్హం. కొంతమంది విద్యార్థులు తమ కుటుంబ పరిస్థితులు, ప్రయాణ సౌకర్యాల లోపం లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల హాస్టల్‌లోనే ఉండాలని భావించినప్పటికీ, వారికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈ పరిస్థితి విద్యార్థులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా, వారి భద్రత మరియు చదువులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రభుత్వం వసతి గృహాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. అలాంటి సందర్భంలో హాస్టల్ నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలు పారదర్శకంగా, స్పష్టమైన మార్గదర్శకాల ప్రకారం ఉండడం అత్యంత అవసరం. ముఖ్యంగా పండుగల సమయంలో విద్యార్థుల అభిప్రాయాలు, అవసరాలు పరిగణనలోకి తీసుకోవడం బాధ్యతాయుతమైన విధానం అవుతుంది.ఈ నేపథ్యంలో, సంబంధిత శాఖల అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడం అవసరం. విద్యార్థులు హాస్టల్‌లో ఉండాలనుకుంటే వారికి అనుమతి కల్పించాలా, లేదా సెలవులపై ఏ విధమైన విధానం పాటించాలి అనే విషయాల్లో స్పష్టత ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సందిగ్ధతలు నివారించవచ్చు.అంతేకాకుండా, విద్యార్థుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని తీసుకునే ప్రతి నిర్ణయం వారి విద్యాభ్యాసానికి, భద్రతకు మరియు మానసిక సౌకర్యానికి అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మరియు ప్రజలు కోరుతున్నారు. అధికారులు సమయానుకూలంగా స్పందించి, సరైన మార్గదర్శకాలు అమలు చేస్తే విద్యార్థుల ప్రయోజనాలు సమర్థవంతంగా రక్షించబడతాయి.

## 46 డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి



ఖమ్మం, నేటి శుభోదయ :::స్థానిక 46 డివిజన్ జూబ్లీపుర, సారధినగర్ లలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యాకెట్లు తదితర సామాగ్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్, ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్, తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం, చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, మీరా సాహెబ్ , నజీర్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డమీద తాండలో ఉగాది పండగ ఘనంగా నిర్వాహణ

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ)మార్చి 20.:సిరికొండ మండలం గడ్డమీద తండా గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం ఉగాది పండుగ ఘనంగ నిర్వహించారు. గ్రామంలో గల హనుమాన్ గుడిలో పంచాంగ పఠనం చదివించి యజ్ఞహోమాలు చేసి విచ్చేసిన భక్తులకి అన్నదానం కార్యక్రమం ఏర్పటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో అటపాటలతో ఉగాది పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయక్, కర్బా జి.బాల్ రాజ్ నాయక్, కరోబారి భద్య నాయక్, బి.కాశీరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బి.దేవిసింగ్ నాయక్, ఉపసర్పంచ్ రవి నాయక్, మాంగ్య నాయక్, జి.బాల్ కిషన్ నాయక్, గిరిజన జన సమితి నిజామాబాద్ బట్టు లక్ష్మణ్ నాయక్, గ్రామ పెద్ద మనుషులు యువకులు తదితరులు పాల్గోనడం జరిగింది.


## అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్




ఏలూరు, నేటి శుభోదయ ::: అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నే భవనంలో అకాల వర్షాల పంట నష్టాలపై ఆయన మాట్లాడారు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు జిల్లాలో మొక్కజొన్న, మినుము, పొగాకు, మిర్చి, అరటి, మామిడి తదితర పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. పంటలకు పూర్తి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో పంటలు దెబ్బ తినడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముదినేపల్లి, నూజివీడు, చాట్రాయి, కుకునూరు, వేలేరుపాడు తదితర మండలాల్లో పంటలకు నష్టం వచ్చిందని చెప్పారు. పంట నష్టాలను వెంటనే అంచనా వేయాలని కోరారు. పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా నష్టపరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలని కోరారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## 'పరాభవ' లో జూన్ 2 నుండి యమునా నదికి పుష్కరములు




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: శ్రీ పరాభవ నామ సంవత్సరంలో జూన్ 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు యమునానదికి పుష్కరములు జరుగుతాయని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. 2026 జూన్ 1వ తేదీ అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి సోమవారం రాత్రి గం. 1: 50 నిమిషములకు దేవగురుడు 'బృహస్పతి' కర్కాటక రాశిలో ప్రవేశిస్తాడని ఆయన తెలిపారు. ఈ ప్రవేశ సమయం రాత్రి యందు జరుగుట వలన మరుసటి దినము 2 వ, తేదీ మంగళవారం యమునానదికి పుష్కరములు ప్రారంభమవుతాయని, 13వ తేదీ వరకు 12 రోజులపాటు పుష్కరములు జరుగుతాయని స్పష్టం చేశారు. యమునానది హిమాలయములలో యమునోత్రి అనే స్థానంలో ఉద్భవించిందని, అక్కడ నుంచి హర్యానా రాష్ట్రంలో ప్రవహించి ఉత్తరప్రదేశ్ లో, ఢిల్లీ, నోయిడా, మధుర, బృందావనం, ఆగ్రా నగరాలలో ప్రవహించి ప్రయాగ్ రాజ్ వద్ద త్రివేణి సంగమంలో కలుస్తోందని వివరించారు. యమునానది పవిత్రమైన జీవనది అని, శ్రీకృష్ణ పరమాత్మ పాదస్పర్శతో పునీతమైనదని తెలిపారు. పుష్కరములు జరుగు 12 రోజులలో యమునానదిలో స్నానములు, తర్పణములు, పిండప్రదానములు, దానధర్మములు చేసినయెడల పితృదేవతలు తరించెదరని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ తెలిపారు.

# బాలల సదనంలో సంరక్షణ ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పిల్లలకు మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి

### స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# భూస్వాములకు సింహస్వప్నం తానునాయక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: భూస్వాములకు సింహస్వప్నం కామ్రేడ్ తాను నాయక్ ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పైన తాను నాయక్ 77వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో తెలంగాణ జాగృతి గిరిజన సమాఖ్య బంజారా నాయకులు హాజరయ్యారు. వర్ధంతి వేడుకలను ఉద్దేశించి తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి భానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం సలిపిన యోధుడు కామ్రేడ్ నాయక్ బంజారా కమ్యూనిటీ లోనే మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబం తాను నాయక్ ది. సాయిధ రైతాంగ పోరాటంలో తాను నాయక్ పాత్ర ఎంతో కీలకమైనది. ఒకపక్క కాసిం రాజ్వి సైన్యం గిరిజన తండాల పైన గ్రామాల పైన దాడులు చేస్తూ గొడ్డు గోదని



ఛిద్రం చేస్తూ మహిళలపై అరాచకాలను చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ భూములు గుంజుకుంటున్న సందర్భంలో దేశముకు కడారి నర్సింగరావు దొర తాను నాయక్ ను మట్టు పెట్టాలని పథకం వేస్తున్నారు. తండా యువకులను మహిళలను వృద్ధులను తండా మధ్యలో కూర్చోబెట్టి పైన వరిగడ్డి వేసి నిప్పు పెట్టి తగలబెట్టాలని చూస్తున్న సందర్భంలో తాను నాయక్ కాసిం రాజ్విని గర్జిస్తూ నా ప్రజలను ఏమైనా చేస్తే నీ అంతు చూస్తానని వారి ముందుకు వస్తాడు. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు తాను నాయకును కడారి నర్సింగరావు దొర ఆచూకీ కనిపెట్టి పట్టుకొని ఎడ్ల బండి చక్రాలకు కట్టేసి తుపాకులతో కాల్చుకుంటూ బండిని రాళ్లు గుట్టలు కంప చెట్లలో నుంచి ముందుకు ఎడ్లను కొడుతూ బండిని పోనిస్తూ ఉంటారు. కామ్రేడ్ తాను నాయక్ శరీరం తూట్లు తూట్లుగా మాంసపు ముద్దలు రాలిపడుతూ ప్రాణాలు కోల్పోతాడు. అంతం చేస్తే ఆ తండాల నుంచి గిరిజన యువకులు దళంలో చేరారని కమ్యూనిస్టు పార్టీ దరికి రారని ఈ ఘాతుకానికి పూనుకుంటారు. తను నాయక్ చనిపోతూ కూడా కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి ఎర్రజెండా వర్ధిల్లాలి దున్నేవానికి భూమి అంటూ ప్రాణాలు వదులుతాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాములు దేశముక్కలు జర నుండి పది లక్షల ఎకరాల భూమిని విడిపించి ప్రజాపరం చేస్తారు ఈనాటి యువకులు తాను నాయక్ స్ఫూర్తిని పొంది ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవాలని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేంత వరకు 740 మందికి నిరుపేదలైనటువంటి వాళ్ళందరికీ అక్కడ వేసుకున్న ప్రతి గుడిసెకు పక్కా ఇండ్లు మంజూరు చేసి భూమి పట్టా ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి వారి పక్షాన నిలబడుతుంది. పాలకులతో కలపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడ వీరన్న నాయక్, రమేష్ నాయక్, బంజారా సీనియర్ నాయకులు భీముడు నాయక్, భూక్యరాంబాబు నాయక్, రేఖ చౌహాన్, జాగృతి రాష్ట్ర కార్యదర్శి గుంటి సుందర్, జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, కార్యదర్శి వనం నాగేందర్, రాష్ట్ర నాయకురాలు అనిత చౌదరి, వినోదాభాయ్, గణేష్ నాయక్, అరవింద నాయక్, శీను నాయక్, రమేషు, రామకృష్ణ, వీరన్న, రాంబాబు, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మధుర గాన వాహిని-డా.దేవమణి

### - నిరక్షరాస్యు రాలైతేనేమి గానంలో ఘనాపాటి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: చదువు లేకున్నా,పేదరికం వెక్కిరిస్తున్నా,అవరోధాలు ఎన్ని ఎదురైనా ఆమె స్వర ఝరి ఆగలేదు మూగబోలేదు,ఆ పరుగు ఆపలేదు సాగిపోతూనేవుంది నిరంతరం పారే స్రవంతిలా. చదువు సంధ్యలు లేకపోయినా తనకున్న అపారమైన గ్రహణశక్తితో విన్న పాటను మదిలో స్థిరపరచుకొని తిరిగి ఆ పాటను యధాతధంగా పాడగల సామర్థ్యం ఆమెలో మెండుగా వుంది.ఇదొక అద్భుతం దేవుడు ఆమెకిచ్చిన వరం.ఎదురుగా సాహిత్యాన్ని పెట్టుకొని తప్పులు పాడే గాయకులున్న క్రమంలో అక్షరజ్ఞానం లేని ఈమె అవలీలగా పాడగలిగే నైపుణ్యం సముపార్జించడం నిజంగా అభినందనీయం. ఆమెలో ధారణశక్తి అపారం.కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన తాళ్లూరు దేవమణి చిన్ననాటినుంచి పరిసరాల్లో వినిపించే ప్రతి పాటపైన మనసు లగ్నం చేసేవారు.పాటలపై శ్రద్ధాసక్తులు అమితంగా వుండేవి. దీంతో గ్రామంలో చిన్న చిన్న కార్యక్రమాల్లో తన గళం వినిపించేవారు .క్రమంగా రోజులు గడిచిన కొద్దీ సొంత ఊరి పొలిమేరలు దాటి తన గాత్రాన్ని బయటి ప్రపంచానికి పరిచయం చేయడం తగు రీతిలో ప్రేక్షకుల మన్నన పొందడం ప్రోత్సాహం లభించడం జరిగింది.కుటుంబ పరిస్థితుల కారణంగా చదువుకు దూరమైంది.పేదరికం కష్టాల లోగిలిలో పెరిగింది ఇవేవీ తన కళా ప్రతిభకు అడ్డుకాలేదు.పాటను ప్రాణంగా ప్రేమించి నిరంతరం సాధనచేస్తూ మొండిగా ముందుకు సాగారు ప్రేక్షకుల ఆదరణతో పాటల ప్రపంచంలో స్థిరపడ్డారు.



### అంబేద్కర్ భావజాలంతో ముందడుగు

సామాజిక హితమెంచే అభ్యుదయ గీతాలాపనలో దేవమణి అందెవేసిన చేయి.అంబేద్కర్ భావజాలాన్ని పుణికిపుచ్చుకొని తన పాటల ద్వారా అంబేద్కరిజాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడంలో కృతకృత్యులయ్యారు.ఢిల్లీ,చెన్నై,హైదరాబాద్ లతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో అంబేద్కరిజాన్ని ప్రభోదించే గీతాలతో ఖ్యాతి గడించారు.తద్వారా అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు తోడుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.అంబేద్కర్ భావాలకు ప్రభావితురాలైన ఆమె పే బ్యాక్ టు ద సొసైటీ సిద్ధాంతంతో తనకు చేతనైన మేర సామాజిక సేవలో పాలుపంచుకుంటున్నారు.పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం వంటి వి మచ్చుకు కొన్ని.ఈ క్రమంలో జానపద గీతాలు, హిందీ,తెలుగు సినిమా పాటలు పాడుతూ గుర్తింపు పొందారు.

### అవార్డులు-రికార్డులు

అంచెలంచెలుగా పైకెదిగిన దేవమణి అనేక బిరుదులు, అవార్డులు పొందారు. బెస్ట్ సింగర్, గాన కోకిల బిరుదులతో పాటు న్యూ ట్యాలెంట్ అవార్డు అందుకున్నారు .2025లో ఖమ్మంలో సినీ నేపథ్యగాయని ఎస్.జానకి ఆలపించిన 111 సినీ గీతాలను 10 గంటలపాటు నిర్విరామంగా సుదీర్ఘ గానాలాపన చేసి రాయల్ సక్సెస్,21 వ సెంచరీ అంతర్జాతీయ అవార్డులతో రికార్డులు సృష్టించారు.తెలుగు పాటలు పాడినంత సులువుగా హిందీ పాటలను సైతం అవలీలగా పాడగల నేర్పరి దేవమణి.ఆమెకు లభిస్తోన్న గుర్తింపు,ఆదరణను గుర్తించిన మల్లెలమడుగు గ్రామస్తులంతా కదిలివచ్చి ఈ మట్టిలో మాణిక్యాన్ని ఘనంగా సత్కరించుకోవడం గమనార్హం . గ్రామం గర్వించదగ్గ గాయనిగా ఆమెను గ్రామ ప్రజలు అభివర్ణించారు.సొంత ఊరిలో ఇంతటి ఆదరణ లభించడం మరుపురానిదని ఆమె అంటారు.లెక్కకు మించి సన్మానాలు అందుకున్న దేవమణి నిజంగానే ఈ మట్టిలో మాణిక్యమే..కళారంగంలో మాణిక్యమే..కళామతల్లి శిరస్సున మాణిక్యమే.తన ప్రదర్శనలకు గాను కళా సంస్థలు అందించే కొద్దిపాటి పారితోషకాలతో తన ఇద్దరు బిడ్డలను చదివిస్తూ పోషించుకుంటూ గాత్రాన్నే నమ్ముకొని కళారంగమే జీవనాధరంగా పయనిస్తోన్న పేద కళాకారిణి దేవమణికి ప్రభుత్వం చేయూత నివ్వాలసిన అవసరం ఎంతైనా వుంది. అదేవిధంగా ఆమె కుటుంబ పరిస్థితులను గమనంలో వుంచుకొని గీతాలాపనల కోసం ఆమెను ఆహ్వానించే కళా సంస్థలు ఆదరించాల్సిన అవసరం వుంది.



## శ్రేయాస్ పురస్కారం పొందిన సత్తుపల్లి ప్రముఖులు



ఖమ్మం , సత్తుపల్లి , నేటి శుభోదయ ::: పరాభవ ఉగాది పర్వదిన సందర్భంగా శ్రేయాస్ మీడియా సంస్థ నుండి సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు ప్రముఖులు మూడు రంగాలలో ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు.గురువారం ఖమ్మం పట్టణ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో శ్రేయాస్ సంస్థ అధినేత గంద్ర శ్రీనివాస్ తోపాటు సినీరంగ ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి,గాయనీ గాయకులు సునీత,ధనుంజయ్,బుల్లితెర నటీనటులు నిరుపమ్,మంజుల తదితరులు పాల్గొన్నారు.సత్తుపల్లి పట్టణ ప్రముఖులు జి.వి.లింగారెడ్డి పేద విద్యార్థుల విద్యాదాతగా,ఉత్తమ కళాశాల అధినేతగా జి.వి.లింగారెడ్డి, ఎన్.రాజేశ్వరరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యాధికారిగా,సాహిత్య విభాగం నుండి జాతీయ అవార్డు గ్రహీత బి.మధుసూదన రాజు ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు.



## ఫాల్గుణ మాస అమావాస్య, ఉగాది పర్వదినం సందర్బంగా గోదాణా వితరణ కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ :: ఫాల్గుణ బహుళ అమావాస్యతో కూడిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్బంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.66,000/-ల విలువ కలిగిన గోగ్రాసమును, గో దాణా, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.48,000/-, టేకులపల్లి గోశాలకు రూ.11000/-, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 7,000/-ల విలువ గలిగిన దాణా ను దాతల పక్షనా వితరణ చేశారు. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్థంభాద్రి వాసుని, నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేశారు. ఈ గోసేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, బుర్రి చంద్రయ్య, దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## వినోభా నగర్‌లో ఉగాది వైభవం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగ ఆవిష్కరణ



నేరెడ్ మెట్ , మార్చి 20:వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన తెలుగు సంవత్సర ఆరంభాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మరియు ఉప ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీహరి ఆచార్య గారు పంచాంగ శ్రవణం చేసి, నూతన సంవత్సర ఫలితాలను భక్తులకు వివరించారు.పంచాంగ పుస్తక ముద్రణకు సహకరించిన ఆనంద్ బాగ్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, ఎస్ఎల్ కన్స్ట్రక్షన్స్, మల్లికార్జున స్టీల్ ట్రేడర్స్, మారుతి టూర్స్ & ట్రేడర్స్ యజమానులతో పాటు ఉగాది ఉత్సవ కన్వీనర్ శ్రీ ఎం.డి. లక్ష్మీనారాయణను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని ఉగాది ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు.



## మచ్చ బొల్లారం చెత్త డంపింగ్ సమస్యపై సీఎం దృష్టికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజ్‌గిరి, మార్చి 20:మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో కొనసాగుతున్న చెత్త డంపింగ్ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు చేపట్టిన నిరసనల నేపథ్యంలో సమస్య తీవ్రతను వివరించి, తక్షణ పరిష్కారం కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడుతూ, హిందూ స్మశానవాటికలో జరుగుతున్న చెత్త డంపింగ్‌ను ఇతర ప్రదేశానికి తరలించాలనే అంశంపై జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులను పలుమార్లు ప్రత్యామ్నాయ స్థలాల కోసం కోరినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని తెలిపారు. అలాగే ఈ అంశంపై హైకోర్టు, జాతీయ మానవ హక్కుల కమిషన్ నుండి వచ్చిన ఆదేశాలు ఉన్నప్పటికీ అమలు జరగలేదని పేర్కొన్నారు.దీంతో తానే స్వయంగా ముందడుగు వేసి, జేఏసి నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించి, డైరీ ఫార్మ్ రోడ్ వద్ద మిలిటరీకి చెందిన ఖాళీ స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని చెత్త డంపింగ్ యార్డ్‌గా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో భూబదలాయింపు జరిపించి, ప్రస్తుతం స్మశానవాటికలో జరుగుతున్న డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు.ఈ చర్యల ద్వారా సుమారు 50 కాలనీల ప్రజలను ఆరోగ్య సమస్యల నుండి రక్షించవచ్చని ఎమ్మెల్యే గారు వివరించారు. మచ్చ బొల్లారం ప్రజలకు చెత్త డంపింగ్ సమస్య నుండి శాశ్వత విముక్తి కల్పించేందుకు అన్ని స్థాయిలలో తనవంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మచ్చ బొల్లారం జేఏసి నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## అరచేతిలో వైకుంఠం బడ్జెట్‌లోమాయాజాలం!

### డాక్టర్ మెతుకు ఆనంద్




నేటి శుభోదయ వికారాబాద్ 20మార్చి :202627 బడ్జెట్‌పై డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కొత్తగా కనిపించినా, లోపల పాత విధానాలే కొనసాగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాల్సిన స్థితిలో ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు అగ్రవర్ణ పేదలకు సరైన ప్రాధాన్యం దక్కలేదని పేర్కొన్నారు.రైతులు, కౌలు రైతులు, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ కార్మికులు, మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగులు, నిరుద్యోగులు వంటి విభిన్న వర్గాల ఆశలు నెరవేరలేదని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని తెలిపారు.ప్రభుత్వ విధానాలు ప్రజా సంక్షేమం కంటే భూములు, రియల్ ఎస్టేట్ చుట్టూనే తిరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకొని రాజకీయంగా తగిన తీర్పు ఇస్తారని ఆయన హెచ్చరించారు.

# విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- బడ్జెట్ లో విద్యా రంగానికి మొండి చేయి
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకొరా నిధులు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులు




దగ్గంఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటీకాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .స్థానిక ఖమ్మం శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మందు బడ్జెట్ పత్రను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22 శాతం మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి సంక్షేమ వసతి గృహాలు కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదు అన్నారు. డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్, జిల్లా నాయకులు పవన్, గోపి, నరేందర్, సాయి, పావని, కళావతి, శశి, హేమ, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# 2.86 కోట్ల ఇళ్లకు విద్యుత్

- ఎలక్ట్రానిక్స్ తయారీలో రూ.1.15 లక్షల కోట్ల పెట్టుబడులు
భారీగా పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు
- లోక్ సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నలకు ఇద్దరు కేంద్ర మంత్రుల వివరణ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: సౌభాగ్య పథకం అనంతరం మిగిలిన గృహాల విద్యుదీకరణకు తీసుకున్న చర్యలు, అలాగే దేశంలో ఎలక్ట్రానిక్స్ దిగుమతులుఎగుమతుల పరిస్థితిపై లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన రెండు వేర్వేరు ప్రశ్నలకు కేంద్రం లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చింది. విద్యుత్ సౌకర్యాల కల్పనకు సంబంధించిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ రంగానికి సంబంధించిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వివరాలు వెల్లడించారు.

### - విద్యుద్దీకరణకు సంబంధించి దీన్ దయాళ్ పథకం ద్వారా

దేశంలోని అన్ని నివాస గ్రామాలకు ఇప్పటికే విద్యుదీకరణ పూర్తిచేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, సౌభాగ్య పథకాల ద్వారా దేశవ్యాప్తంగా 2.86 కోట్ల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు అందించగా, ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాల గృహాలూ ఇందులో భాగమయ్యాయని తెలిపింది. 2022 మార్చి 31 నాటికే ఈ కార్యక్రమాలు ముగిసినట్లు వెల్లడించింది.

### - గ్రిడ్ సౌకర్యం అందుబాటులో లేని అటవీ ప్రాంతాల్లో

ఆఫ్-గ్రిడ్ సోలార్ విధానాన్ని అమలు చేస్తూ మిగిలిన గృహాలకు విద్యుత్ అందిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ క్రమంలో 8,823 గిరిజన గృహాలకు పనులు మంజూరు చేయగా, పీవీటీజీ వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొంది.

### - ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల వెల్లువ

దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీని బలోపేతం చేయడానికి చేపట్టిన చర్యలకు విశేష స్పందన లభిస్తోంది. 2025లో ప్రారంభించిన ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ స్కీమ్ (ఈసిఎంఎస్) కు 249 దరఖాస్తులు అందగా, రూ.59,350 కోట్ల లక్ష్యాన్ని మించి రూ.1.15 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో ఈ పథకానికి కేటాయించిన బడ్జెట్‌ను రూ.22,919 కోట్ల నుంచి రూ.40,000 కోట్లకు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది.

### - 2030 లక్ష్యం, భారీ ఉపాధి అవకాశాలు

నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం 2030 నాటికి దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ విలువ 500 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. ఈ వృద్ధి వల్ల సుమారు 60 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని వివరించింది.

### - నైపుణ్యాల పెంపుతో అవకాశాలు

ఎలక్ట్రానిక్స్ రంగంలో నైపుణ్యాభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటివరకు 4.93 లక్షల మంది శిక్షణ పొందగా, 3.75 లక్షల మందికి సర్టిఫికేషన్ అందింది. నీలిట్ (ఎన్ ఐఈఎల్ఐటి ) ద్వారా ఆధునిక సాంకేతిక కోర్సులు అందిస్తూ యువతకు అవకాశాలు విస్తరిస్తున్నట్లు వివరించింది.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ షాటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ 2026

### రేజోనెన్స్ శ్రీనివాస నగర్ విద్యార్థుల ఘన విజయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్టేట్ లెవల్ లో ఈనెల 15 న ఖమ్మం నగరంలో గల ఎం బి గార్డెన్ లో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ షాటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ 2026 పోటిలోను రేజోనెన్స్ విద్యార్థులు ప్రతిభ చూపి అనేక బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటిలలో మా విద్యార్థులు ఐన ఎస్.డి.రేహాన్,ఎస్,కె మినాల్ మెడల్స్ ని సాధించారు. విద్యార్థుల విజయం పట్ల పాఠశాల యాజమాన్యం అయిన డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమా మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించేలా ప్రోత్సహిస్తూ విద్యార్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తామని తెలియజేస్తూ విద్యార్థులశీదరికి ప్రత్యేక శుభాకంకాంక్షలు తెలియజేసారు .ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల, మేయర్ నీరజ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అభివృద్ధి

- 50 డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్ లో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పూనుకొల్లు నీరజ శుక్రవారం పర్యటించారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆహ్వానం మేరకు మేయర్ చేతుల మీదుగా సుమారు రూ.35 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు నాయకత్వంలో మేయర్ నీరజ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని, అందులో భాగంగా 50 వ డివిజన్లో ఆర్టీసీ కాలనీ రోడ్ నెంబర్ 2, కరెంట్ ఆఫీస్ ఎదురుగా పీవీ నరసింహారావు పార్క్ మెయిన్ గేట్ ఎదురుగా డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ తెలిపారు. నేను అడగ్గానే నిధులు మంజూరు చేసినందుకు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి, మేయర్ శ్రీమతి నీరజ కి, కమిషనర్ అభిషేక్ అగస్త్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బి రెడ్డి రమేష్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపుల పిచ్చి మొక్కల తొలగింపు

పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలి
- పంచాయతీ పాలక వర్గం



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ- దమ్మపేట ప్రధాన రహదారి మందలపల్లి పాల్వంచ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని దమ్మపేట పంచాయతి పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ రోడ్లపై వాహన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పిర్యాదులు అందడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసే ప్రజల భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టాము అన్నారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపార నిర్వాహకులకు రోడ్డు ప్రక్కన చెత్త, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అని తెలియజేశారు. తదనంతరం శివాలయం పేరంటాల చెరువు మధ్య గల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమము నిర్వహించారు. ఎం.పి.పి.ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని, గాంధీ బొమ్మ సెంటర్లో పారిశుధ్య పనులను, ఇసుక తోడుతున్న మోటార్ గల మార్కెట్ యార్డు మంచి నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, పూనెం పోలమ్మ మరియు గ్రామస్తులు చిన్నంశెట్టి యుగంధర్, రొయ్యల సతీష్ కుమార్, ధర్మసోతు నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు అడుగు అడుగున మోసమే

### : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని,బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టి జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5 శాతం నిధులు కూడా కేటాయించక పోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్ర సర్వే సందర్భంగా బీసీల జనాభాను 40లక్షలకు పైగా తగ్గించి చూపడమే కాక, కామారెడ్డిలో ఆర్భాటంగా ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు.మంత్రిమండలిలో యాదవ, మున్నూరుకాపు,రజక, లంబాడీలకు స్థానం కల్పించకుండా, కార్పోరేషన్ ఛైర్మన్ల నియమాకాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు.ఎన్నికల సమయంలో యువత ఓట్ల కోసం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి నెరవేర్చకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం, బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనకపోవడం విచారకరమన్నారు.మంత్రివర్గంలోకి వెంటనే ముగ్గురు బీసీలను తీసుకోవాలని,42 శాతం రిజర్వేషన్ల అమలునకు పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# కేటాయింపులు సరే ఖర్చు పైనే సంశయం

## బడ్జెట్ పై పెదవి విరిసిన సిపిఐ నేత బాగం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ శాసన సభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో భారీ గణాంకాలు నమోదయ్యాయి కానీ,కేటాయింపుల వారీగా ఖర్చులపైనే సంశయం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బడ్జెట్పై ఆయన స్పందిస్తూ అంకెలను ఘనంగా చూపించి ప్రజలను ఏమార్చే ప్రయత్నం ఉందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయని అప్పులతో కుంగిపోతున్న రాష్ట్రంలో ఈ బడ్జెట్లో కేటాయించిన విధంగా అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం పది శాతం మాత్రమే అంటే రూ.32వేల కోట్లు మాత్రమే కేటాయించారని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. అధికారంలోకి రాక ముందు చెప్పిన విధంగా బడ్జెట్లో

# కొత్త రోడ్డు ను వాటర్ పైప్ లైన్ కోసం కూల్చేస్తారా...

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణ మూర్తి



పెద్దపల్లి,మార్చి -20, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన 18 ఫీట్ల వెడల్పు రహదారి రక్షణపై గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కు, గ్రామపంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూపాయలు 2.6 కోట్లతో నిర్మించిన ఈ రహదారి పక్కనే ప్రస్తుతం వాటర్ పైప్‌లైన్ పనుల కోసం తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ తవ్వకాల వల్ల కొత్త రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని, ముఖ్యంగా వర్షాకాలంలో మరియు భారీ వాహనాల రాకపోకల సమయంలో రోడ్డు కుంగిపోవడం లేదా కూలిపోవడం వంటి పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరించారు. పైప్‌లైన్ పనులను రోడ్డు నుండి దూరంగా మార్చాలని, ఇప్పటికే తవ్విన ప్రాంతాలను సిమెంట్ కంకరతో బలంగా పూడ్చాలని డిమాండ్ చేశారు. రోడ్డు మరియు పైప్‌లైన్ రెండింటికీ భవిష్యత్తులో నష్టం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యపై అధికారులు స్పందించకపోతే మంత్రివర్గం, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా

# గాండ్ల మోహన్ నియామకం



పెద్దపల్లి , మార్చి -20, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా గాండ్ల మోహన్ నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో ఆయనకు చోటు దక్కింది. అలాగే రామగుండం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రకటించిన కార్యవర్గంలో కూడా గాండ్ల మోహన్‌కు జిల్లా కార్యదర్శి పదవి కల్పించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన గాండ్ల మోహన్ రాజనీతి శాస్త్రంలో పీజీ ఉన్నత విద్యను అభ్యసించారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయనకు రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు లకు గాండ్ల మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసంనిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# బీసీ కులగణన డిమాండ్‌తో మార్చి 23న ఢిల్లీలో మహాధర్నా



శామీర్ పేట, మార్చి 20: దేశవ్యాప్తంగా జాతి జనగణనలో బీసీ కుల గణనను సమగ్రంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి 23న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు బీసీ సంఘాల నాయకులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రశ్నావళిలో బీసీల వివరాలను పొందుపరచకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని కుల గణన చేపట్టి, దేశవ్యాప్తంగా బీసీల జనాభా లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీ లెక్కలు లేకపోతే రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీల హక్కుల సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగిస్తామని, భారీగా తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.20ఎస్ ఎమ్ పి టీ 5బి సి ల చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న బి సి సంఘాల నాయకులు

# సిద్ధాపూర్‌లో క్రషర్ మిషన్ దుమారం దళితవాడలో ప్రజల ఆవేదన క్రషర్ మిషన్‌పై జంబరి కుమార్ ఆగ్రహం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి20:)రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా దళితవాడలో టిప్పర్ లారీల రాకపోకల వల్ల ఎగిసే దుమ్ము ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రింబగళ్లు బాంబులు పేల్చి రాళ్లు పగలగొట్టడం వల్ల ఇళ్లలోని వస్తువులు కంపిస్తున్నాయని, చిన్నపిల్లలు,వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.24 గంటల పాటు నిరంతరంగా టిప్పర్ లారీలు కంకర,మట్టిని రవాణా చేయడంతో రోడ్లపై రాళ్లు, మట్టి పేరుకుపోయి వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కోళ్లపడకల్,సిద్ధాపూర్, పల్లిగూడెం, జండాగూడెం, దుబ్బచెర్ల గ్రామాల మీదుగా భారీ వాహనాలు తిరుగుతూ శబ్ద,వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి.గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్,గ్రామ సెక్రటరీ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని,మైనింగ్ కార్యకలాపాలను నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు జంబరి కుమార్ మాట్లాడుతూ,దళితవాడలో ఇళ్లకు తీవ్ర నష్టం జరుగుతోంది.టిప్పర్ లారీల వల్ల వచ్చే దుమ్ము ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది.అధికారులు,గ్రామ సర్పంచ్,గ్రామ సెక్రటరీ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.





## ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు

# తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్-రమదాన్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ముస్లిం సమాజానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి పండుగను జరుపుకుంటున్నారని చెప్పారు.ప్రపంచంలోని ముస్లింలందరూ శ్రద్ధాసక్తులతో జరుపుకునే ఈ పండుగ వారికి అతి ముఖ్యమైనదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింల భద్రత, సంక్షేమం,సముద్ధరణకు పలు పథకాలు,కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు.కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే గొప్ప లౌకికవాది అని,ఆయన పదేళ్ల పాలనలో మత సామరస్యం వెల్లివిరిసి గంగా జమున సంస్కృతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మహమూద్ అలీని ఎమ్మెల్సీతో ఉప ముఖ్యమంత్రిని చేసి ప్రధానమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించారని గుర్తు చేశారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో విద్యనందించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.అలాగే,బాల్య వివాహాలను నివారించడంలో భాగంగా అమ్మాయిల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేశారని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 116 రూపాయల చొప్పున ఉచితంగా అందించారన్నారు.విదేశాలలో ఉన్నత కోర్సులు చదువాలని ఆసక్తి కనబర్చే యువతకు విమాన టిక్కెటుతో పాటు 20లక్షల చొప్పున ఉపకార వేతనాలు అందజేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అనాథలైన పిల్లల కోసం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపాన "అనీస్ ఉల్ గుర్బా"ఆశ్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధునాతన కట్టించారని చెప్పారు.అధునాతన ఇమాంలు,మౌజన్లకు 5వేల రూపాయల చొప్పున వేతనం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని తెలిపారు.అజ్మీర్ హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాకు ప్రతి ఏటా కేసీఆర్ చాదర్ సమర్పించే వారన్నారు.రంజాన్ సందర్భంగా పేద వర్గాల వారికి చీరలు, దుస్తులతో కూడిన "తోఫా"ప్యాకెట్లు పంపిణీ చేసే వారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ పండుగ సందర్భంగా ప్రార్థనా స్థలాలను మరమ్మత్తులు చేయించి ఆధునీకరించేందుకు కేసీఆర్ నిధులు మంజూరు చేసేవారన్నారు.ఎల్బీ స్టేడియంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు లు ఘనంగా ఏర్పాటయ్యేవని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మహ్మద్ ప్రవక్త ప్రవచించిన ప్రేమ, శాంతి, సత్యం,సహనం,దయ, కరుణ బోధనలు ఆనాడు, ఈనాడు, ఏనాటికైనా ప్రపంచ మానవాళికి ఆచరణీయం, అనుసరణీయమని ఆయన వివరించారు.ఈద్-ఉల్-ఫితర్ పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు తెలంగాణ ముస్లిం సమాజాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

## కల్వకోలు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఘనంగా నిర్వహణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మండల ఇంచార్జ్ ఎస్సీఆర్పి,ఏపీఎం, సురేష్, ఎంజైరేగ్స్ ఈసీ ఆదిత్య పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు.అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు తిరుమల యాదయ్య,శిరీష,మహేందర్,కొండని గీత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన ఇండ్లతో సంతోషం వ్యక్తం చేస్తూ,తమ కుటుంబాలకు సురక్షిత నివాసం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి20:)మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు.వన్నాడ కనకమహాలక్ష్మి మరియు లేటు కృష్ణయ్య కుటుంబాలకు చెందిన ఇళ్లను మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు మన్సాన్‌పల్లి వెంకటేష్ గౌడ్,గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.లబ్ధిదారులు ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గూడు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,వన్నాడ దర్శన్ గౌడ్,కమ్మరి యాదయ్య,గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యులు వన్నాడ శ్రీశైలం గౌడ్,మన్సాన్‌పల్లి రాజు గౌడ్,కడల వెంకటేష్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్,కంది వినయ్ కుమార్ తదితరులు,పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి20:)గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం గ్రామంలో మంకాల శ్రీనాథ్ కుటుంబానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది.ప్రభుత్వం అందించిన ఈ ఇల్లు ద్వారా మంచి నివాసాన్ని పొందామని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పథకాలు నిజంగా పేద ప్రజలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి కార్యకర్త కృషి చేసి అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే గ్రామంలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.దేవేందర్ నాయక్,ఉప సర్పంచ్ మహేందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం.పాండు నాయక్, ఎం.రవి, ఎం. మోహన్, ఎం.ధర్మ,ఎం.గోపి,ఎం.శ్రీనివాస్, ఎం. భాస్కర్,ఎం. దేవా ,గ్రామ సెక్రటరీ నవీన్ యాదవ్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నూతన సీఐ ని సన్మానించిన బండారి.లింగం షాహబుద్దీన్ ఖాన్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సిఐ ఎస్ రాఘవేందర్ రెడ్డి ని పెద్దపులి నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం, మరియు 5వ వార్డు సభ్యులు షాహబుద్దీన్ ఖాన్ లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సిఐ కి శు భాకాంక్షలు తెలియజేశారు

## ఆకన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి20:)మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాట్రవత్ రోజా తన కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు.గ్రామ సర్పంచ్ కాట్రవత్ జ్యోతి,ఉప సర్పంచ్ పులిజాల కవిత ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు స్థిర నివాసం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోల్లెపాక సంజీవ,కాట్రవత్ ప్రభు,కావాలి రమేష్,కాట్రవత్ చిట్టిబాయి,బోల్లెపాక బాలమణి పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణయ్య,మహిళ సంఘం అధ్యక్షురాలు కమలమ్మ కూడా హాజరై లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్రవత్ వీరెందర్,చాకలి లక్ష్మణ్,రాము,శివ,శ్రీనివాస్,వెంకటేశ్,రాములు,నర్సింహా,పులిందర్,గంద్య,విజేందర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## మహేశ్వరం లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఎంపీడీవో శైలజా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శైలజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల గృహ నిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ఏఈ చైతన్య,గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత,సర్పంచ్ మునగపాటి నవీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్,సేవాదళ్ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్,ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,గ్రామపంచాయతీ సభ్యులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 2వ సారీ దేవదాయ శాఖ అధ్యక్షునిగా

# అమీర్పేట యాదగిరి ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో నూతన సంవత్సర ఉగాది పండుగ రోజున నూతన ఆలయ కమిటీ వేయడం జరిగింది గత రెండు సంవత్సరాలుగా దేవాలయానికి సేవలందిస్తున్న అమీర్పేట యాదగిరి ముదిరాజ్ మరొక్కసారి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులతో భగవంతునికి సేవ చేసుకునే అవకాశం వచ్చిందని దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు మరియు పెద్దలకు మాజీ సర్పంచులకు ఎంపిటిసిలకు ప్రస్తుతం గ్రామ సర్పంచ్ బండారి లింగం కి మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కమిటీ లో భాగంగా దేవాదాయ శాఖ అధ్యక్షులు అమీర్పేట యాదగిరి, ఉపాధ్యక్షులు యాదగిరి నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాజేష్, కోశాధికారి బొమ్మ దేవేందర్, కార్యవర్గ సభ్యులు జెల్లా బాలరాజ్, కొమ్మెర రఘుపతి రెడ్డి, బూర్గుల నవీన్ కుమార్, పోగుల మల్లేష్, గాజులపల్లి నరసింహ, తోట్ల నరసింహ, రాసుల రాఘవేందర్, యాదగిరి రాజు, ఆయిల మహిపాల్ గౌడ్, గణపురం రాజు, మల్లెల శరత్ రెడ్డి, కుండే ఈశ్వరయ్య, లను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని అమీర్పేట యాదగిరి ఈ సందర్భంగా తెలియజేశారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## గొల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం

### సర్పంచ్ దారా నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దారా నరసింహ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ( సర్పంచ్) ధర నరసింహ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్వారా నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తోపాటు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేశారు

## హామీల అమలుకు బడ్జెట్‌లో స్పష్టత లేదు

### : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్ మెట్ , మార్చి 20: ప్రజల అవసరాలను గుర్తించి హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేయడం సమర్థ పాలన లక్ష్యమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వ ఆరు హామీల అమలు విషయంలో ఎలాంటి స్పష్టత కనిపించలేదని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, ముఖ్యంగా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భరోసా ఇచ్చినా బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం కూడా ప్రస్తావనకు రాకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీల్లో ఒక్కదానికైనా తగిన కేటాయింపులు లేకపోవడం గమనార్హమన్నారు. ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. బీసీ సంక్షేమానికి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పినా, గత రెండు బడ్జెట్లలో ఆ మేరకు నిధులు ఖర్చు కాలేదని తెలిపారు. ఆరు హామీలను అమలు చేశామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, చేయూత, మహాలక్ష్మి వంటి పథకాల ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతుల కోసం తగిన కేటాయింపులు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

## నాగ్సన్ పల్లి గ్రామంలో సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ



సదాశివపేట మార్చి 20 నేటి శుభోదయంమండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో ఉగాది పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ఆలయ పురోహితుడు రమేష్ పంతులు పంచాంగ శ్రవణం ద్వారా వివిధ రాశి ఫలితాల తోపాటు దేశ రాష్ట్ర రాజకీయ భవిష్యత్తు. రైతుల పాడిపంటలు. భవిష్యత్ కార్యాచరణ. రాసిఫలితాల్లో దోషాలకు నివారణ పూజలు లను పంచాంగ శ్రావణంలో క్లుప్తంగా తెలియజేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు ఉగాది పచ్చడి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయకులు రవి శివకుమార్ ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నర్సింలు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన వడాయిగూడెం సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 20 (నేటి శుభోదయ)భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ శ్రీమతి నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ గారు సోమవారం హైదరాబాద్‌లో శాసనమండలి సభ్యులు (మీజ) శ్రీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని సర్వే నంబర్ 518 భూములకు సంబంధించిన వివాదాలపై ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్ 518లో కేవలం 20 ఎకరాల భూదాన్ భూమి ఉంటే,మొత్తం 467 ఎకరాలను నిషిద్ధ జాబితాలో పెట్టడం వల్ల రైతులు,సామాన్యులు పడుతున్న ఇబ్బందులను మల్లన్న గారికి వివరించారు. జనావాసాలు ఉన్న ప్రాంతాలను కూడా బ్లాక్ చేయడం వల్ల ఇండ్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని,దీనిపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సర్పంచ్ వివరించిన సమస్యను సావధానంగా విన్న తీన్మార్ మల్లన్న గారు స్పందిస్తూ.. భూభారతి లోపాలు మరియు రెవెన్యూ అధికారుల పొరపాట్ల వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడటం అన్యాయమని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుక్కల దుర్గయ్య యాదవ్ ఉమ రమేష్ కోట దీప కోట సుధాకర్ కోట సుధావాణి గ్రామ నాయకులు బబ్బూరి సాగర్ గౌడ్ రాసాల రాజు యాదవ్ బొజ్జ సాంబేష్ నీల మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఈటల రాజేందర్ కు హార్దిక జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



శామీర్‌పేట, మార్చి 20:మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా వినాయకనగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేటలోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు శాలువా, పూలగుచ్ఛంతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈటల రాజేందర్ ప్రజా సేవలో విశేష పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ప్రజల ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడిగా కొనసాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగేష్, ఓం ప్రకాష్, జగదీశ్ చారి, సంతోష్, సాయి సురేష్, సుమలత, మహేష్, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వార్షిక బడ్జెట్ రూ. 3,24,234 కోట్లు

### – గోదావరి పుష్కరాలు కు 500 కోట్లు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం అసెంబ్లీలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2026-2027 తెలంగాణ వార్షిక బడ్జెట్ రూ 3.24,234 కోట్లు గా ప్రక టించారు. ప్రజలు తమకు అప్పగించిన అధికారాన్ని బాధ్యతగా భావించి పాలన చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయం గా తమ బడ్జెట్ ఉంటుం దని భట్టి తన ప్రసంగంలో స్పష్టం చేసారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పి స్తూ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు వివరించారు. రూ 3,24,234 లక్షల కోట్ల తో బడ్జెట్ ను ప్రతిపాదించారు. శాఖల వారీగా కేటాయింపులను ప్రకటించారు. రెండేళ్ల పాలనలో ప్రజలకు మేమిచ్చిన వాగ్దానాలను వారు మాపై పెట్టుకున్న ఆశలను సంతృప్తి కరమైన స్థాయిలో నెరవేరుస్తూ వస్తున్నామని బడ్జెట్ ప్రసంగంలో భట్టి వెల్లడించారు. ఈ బడ్జెట్ లో రూ 2,34, 406 కోట్లు రెవిన్యూ వ్యయంగా రూ 47,267 కోట్లు మూలధన




వ్యయం గా బట్టి తన బడ్జెట్ లో ప్రతిపాదించారు. పశు సంవర్ధకశాఖ – రూ.1,529 కోట్లు, వ్యవ సాయ శాఖ – రూ.23,179 కోట్లు కేటాయించారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించారు.


**కల్యాణ లక్ష్మి' సాయం పెంపు, రూ.2,016 పెన్షన్ ఇక నుంచి )**

అదే విధంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతీ నెలా రూ 2 వేల చొప్పున స్కాలర్ షిప్ ఇవ్వనున్నట్లు భట్టి వెల్లడించారు. శాఖల వారీగా రైతు సంక్షేమం– రూ.23,179కోట్లు, సివిల్ సప్లయ్–రూ.7,366 కోట్లు, పశు సంవర్ధక శాఖ – రూ.1,529 కోట్లు, విద్యుత్ – రూ.21,285 కోట్లు, విద్యా శాఖ – రూ.26,674 కోట్లు, వైద్యం – రూ.13, 679కోట్లు, కార్మికుల సంక్షేమం – రూ.999 కోట్లు, మహిళా శిశు సంక్షేమం – రూ.3,143 కోట్లు ఉండగా, ఎస్సీ సంక్షేమం – రూ.11, 784 కోట్లు, ఎస్టీ సంక్షేమం – రూ.7,937కోట్లు, బీసీ సంక్షేమం – రూ.12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమం – రూ.3,769 కోట్లు కేటాయించారు. అదే విధంగా రాజీవ్ యువ వికాసం – రూ.6వేల కోట్లు, గృహ నిర్మాణం – రూ. 7,430 కోట్లు, ఐటీ రంగం – రూ.875 కోట్లు, పరిశ్రమలు – రూ.3,490 కోట్లు, చేనేత – రూ.258 కోట్లు, పంచా యతీ రాజ్, గ్రామీణాభివృ ద్ధి – రూ. 33,688 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు – రూ.22,615 కోట్లు, కేటాయించగా, రవాణా శాఖ – రూ.12,7 59 కోట్లు, న్యాయ శాఖ – రూ.2,367 కోట్లు పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ – రూ.17,907కోట్లు ప్రతిపాదించారు. శాంతి భద్రతలు – రూ.11,907 కోట్లు, గోదావరి పుష్క రాలు – రూ.500 కోట్లు, ప ర్యాటక శాఖ – రూ.1,224 కోట్లు కేటాయించారు.

## 'ప్రజల సంక్షేమం ఆర్థికాభివృద్ధి సమాన అవకాశాలు" సమతుల్య బడ్జెట్‌గా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 202627 నిలిచింది

### డా. పి. మురళీకృష్ణ

సదాశివపేట మార్చి 20 నేటి శుభోదయ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ 202627: సంక్షేమం అభివృద్ధి సమతుల్యతకు ప్రతిబింబం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 3,24,234 కోట్ల మొత్తం వ్యయంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సంక్షేమం మరియు ఆర్థిక పురోగతికి సమాన ప్రాధాన్యం ఇచ్చిన సమగ్ర ప్రణాళికగా నిలిచింది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరుకోవడం తెలంగాణ ఆర్థిక స్థిరత్వాన్ని, వృద్ధి సామర్థ్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఈ బడ్జెట్‌లో ఉద్యోగస్తుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డు విధానం ప్రవేశపెట్టడం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఒక ముఖ్యమైన నిర్ణయం. అదేవిధంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్ పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగుల భద్రతను మరింత బలోపేతం చేయడం జరిగింది. విద్యా రంగానికి ఈ బడ్జెట్‌లో విశేష ప్రాధాన్యం లభించింది. ఇంటర్మీడియట్ స్థాయి వరకు మధ్యాహ్న



భోజన పథకాన్ని విస్తరించడం, అలాగే బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేయడం ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించడమే కాకుండా, పాఠశాల హాజరును పెంచే ప్రయత్నం కనిపిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్ఫేర్ స్కూళ్లలో వంటగదుల ఆధునీకరణకు నిధులు కేటాయించడం కూడా ప్రశంసనీయం. వైద్య రంగంలో కూడా ఈ బడ్జెట్ కీలక చర్యలను ప్రతిపాదించింది. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టమవుతుంది. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం మరియు సాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించడం ఉన్నత విద్యాభివృద్ధికి దోహదం చేస్తుంది. మొత్తంగా ఈ బడ్జెట్‌ను పరిశీలించినప్పుడు సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా అనుకూల బడ్జెట్‌గా ఇది నిలుస్తుంది. సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్రం స్థిరమైన వృద్ధి దిశగా ముందుకు సాగుతున్నది. సారాంశంగా, "ప్రజల సంక్షేమం ఆర్థికాభివృద్ధి సమాన అవకాశాలు" అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపొందిన సమతుల్య బడ్జెట్‌గా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 202627 నిలిచింది. డా. పి. మురళీకృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట సంగారెడ్డి జిల్లా

## నూతన దేవదాయ శాఖ కమిటీని సన్మానించిన సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో నూతన సంవత్సర ఉగాది పండుగ రోజున నూతన ఆలయ కమిటీ వేయడం జరిగింది గత రెండు సంవత్సరాలుగా దేవాలయానికి సేవలందిస్తున్న అమీర్పేట యాదగిరి ముదిరాజ్ మరొక్కసారి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులతో భగవంతునికి సేవ చేసుకునే అవకాశం వచ్చిందని దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు మరియు పెద్దలకు మాజీ సర్పంచులకు ఎంపిటిసిలకు ప్రస్తుతం గ్రామ సర్పంచ్ బండారి లింగం కి మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కమిటీ లో భాగంగా దేవాదాయ శాఖ అధ్యక్షులు అమీర్పేట యాదగిరి, ఉపాధ్యక్షులు యాదగిరి నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాజేష్, కోశాధికారి బొమ్మ దేవేందర్, కార్యవర్గ సభ్యులు జెల్లా బాలరాజ్, కొమ్మెర రఘుపతి రెడ్డి, బుర్గుల నవీన్ కుమార్, పోగుల మల్లేష్, గాజులపల్లి నరసింహ, తోట్ల నరసింహ, రాసుల రాఘవేందర్, యాదగిరి రాజు, ఆయిల మహిపాల్ గౌడ్, గణపురం రాజు, మల్లెల శరత్ రెడ్డి, కుండే ఈశ్వరయ్య, లను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని అమీర్పేట యాదగిరి ఈ సందర్భంగా తెలియజేశారు

## కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం మాకు ముఖ్యం

**ఉగాది పురస్కారం కింద 23 మంది జర్నలిస్టులకు ఒక్కొక్కరికి రూ. 2016 నగదు పంపిణీ**

**జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యం**

**సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు అన్నివేళలా కాప్రా ప్రెస్ క్లబ్ వెన్నంటే ఉంటుంది**

**కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం**



హైదరాబాద్ , మార్చి 20 నేటి శుభోదయ) : ఉగాది వేడుకలు ఘనంగా కాప్రా ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. ఉగాది పండుగ సందర్భంగా పురోహితులు శ్రీధర్ పంతులు ఉగాది పంచాంగ శ్రవణం చదివి వినిపించారని తెలిపారు. ఉగాది సందర్భంగా క్లబ్ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 2016 నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. మొత్తం 23 మంది సభ్యులకు రూ. 46368 నగదు అందజేయడం జరిగిందని, క్లబ్ సభ్యులందరికీ ప్రతినెల ఈఎస్ఐ ప్రీమియం క్లబ్ ఆధ్వర్యంలోనే



చెల్లించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు బెలిదే అశోక్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి,ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ, మాజీ అధ్యక్షుడు పటేల్ నరసింహ, మాజీ కోశాధికారి యాటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రోజు ఉదయించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు

**ఉప్పల్ బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సేవలు మరువలేనివి**

**మేడ్చల్ డి సి మెంబెర్ సంగిశెట్టి రవీందర్ సాగర్**

**పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను బీజేపీ పార్టీ గుర్తిస్తుంది**



హైదరాబాద్ మార్చ్ 20 (నేటి శుభోదయ): ఉగాది పర్వదినం రోజున ఉదయించిన బీజేపీ నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా డిసి మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర నాయకులుగా సేవలు అందిస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ బీజేపీ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించారని, ఆయన సేవలో మరువ లేనివి అని, ఉప్పల్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఆయన హయాంలో ఎంతో మందికి ఉపాధి కల్పించడం జరిగిందని, బిజెపి కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధం ఎల్లప్పుడూ కొనసాగిస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ నాయకులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన పథకాలు, నిధులు వచ్చేలా ఆయన చర్యలు తీసుకుంటూనే ప్రజలకు మంచి సేవ దృక్పథంతో ప్రజల మన్ననాలను పొందుతూ ముందుకు సాగుతున్న నేత మన మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ఒక్కరే అని ఈ సందర్భంగా తెలిపారు. హైదరాబాద్ విస్తరించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో అందులోనూ బిజెపి మేయర్ పీఠం దక్కించుకునేలా ఆయన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పార్టీకి ఉంటాయని ఆయనను నమ్ముకున్న కార్యకర్తలకు ఆయన సహకారం ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబితా యాదవ్ డివిజన్ సెక్రెటరీ వేముల రమేష్ సాగర్ బూత్ ప్రెసిడెంట్, లింగం గౌడ్, శ్రీనివాస్ సాగర్, శ్రీనివాస్ కురుమ ఆనంద్, మధు బిజెపి మల్లాపూర్, శక్తి సాయి నగర్ డివిజన్ నాయకులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంతాన్ని సందర్శించిన సిపి సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని శుక్రవారం నగరంలోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వాహకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్లు భానుప్రకాష్, సత్యనారాయణ, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## 108 వ శివయోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదినోత్సవ వేడుకలు

**స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**



సదాశివపేట మార్చి 20 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేటలోని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆదివారం నాడు108 వ శివయోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదినోత్సవ వేడుకలు స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని జన్మదినోత్సవ వేడుకలు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయోగి శివచార్య భక్తులు రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేయడం జరుగుతుందన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చేయండి


### పాంప్లెంట్ ఆవిష్కరించిన సిఐ వెంకటేశం




సదాశివపేట మార్చి 20 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణ పోలీస్ స్టేషన్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సంబంధించిన పాంప్లెంట్ను సిఐ వెంకటేశం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ పట్టణంలో రేపటినుండి నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించడం జరుగుతుంది . భగత్ సింగ్ పేరు మీద ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.ఆయన 95వ వర్ధంతిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంజరుగుతుంది . దీనికి సదాశిపేట సీఐ వెంకటేశంని ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ కురావాల్సిందిగా కోరడం జరిగింది అలాగే క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క టోర్నమెంట్ను విజయవంతం చేయాల్సిందిగా విద్యార్థులు యువతను కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నవీన్ వినయ్ సంతోష్ భాను ప్రసాద్ తత్తలు పాల్గొన్నారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను సన్మానించిన బూర్గుల రాజు

### బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ వార్డు సభ్యులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బూరుగుల రాజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మాదిగ జాతి కోసం మీ పోరాటం దేశ చరిత్రలో నిలుస్తుందని బూరుగుల రాజు పేర్కొన్నారు

## హర్యా నాయక్ తండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

### -పాల్గొన్న సర్పంచ్ కొర్ర శిరీష కృష్ణ, ఉప సర్పంచ్ జరపలావత రమేష్ నాయక్



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండలం హర్యా నాయక్ తండాలో వైభవంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభించడం జరిగింది.తలకొండపల్లి మండల పరిధిలోని హర్యా నాయక్ తండా గ్రామపంచాయతీలో శనివారం పండుగ వాతావరణం నెలకొంది.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుడైన కేతావ దేవా నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్ కొర్ర శిరీష కృష్ణ, ఉప సర్పంచ్ జరపలావత రమేష్ నాయక్,హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల ద్వారా పేదలకు సొంత ఇంటి కల నెరవేరడం పట్ల సర్పంచ్ మరియు ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుపతి,వెంకటేష్,రమేష్,వార్డు మెంబర్ సభ్యులు,ఇస్లావత్ వెంకటేష్ నాయక్, పంతు నాయక్ దశరథం నాయక్,స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు,తండావాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మహిళా డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: “కండక్టింగ్ ఏకొ బజార్”, “వర్క్ షాప్ ఆన్ క్లాత్ బాగ్ మేకింగ్” తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్- ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సారధ్యంలో ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలోని ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. దీనిలోభాగంగా ఎనిమిదవ, తొమ్మిదవ కార్యక్రమాలు అయిన “కండక్టింగ్ ఏకొ బజార్”, “వర్క్ షాప్ ఆన్ క్లాత్ బాగ్ మేకింగ్” లను ఈనెల 20 న ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల యందు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి , ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు , మల్లేశం , రామ కుమారస్వామి, సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్, డాక్టర్ అశోక్, డాక్టర్ చరిత్ర, సూర్యలక్ష్మి, శైలజ, సాగరిక, గాయత్రి, సింధు, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## మియాపూర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ. రేవంత్ రెడ్డి క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని, యువత క్రీడల్లో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శుక్ర వారంరోజున మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో నేటి నుండి 22వ తేదీ వరకు నిర్వహించబడనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో కలిసి ఉత్సాహంగా క్రికెట్ ఆడుతూ వారిని క్రీడల పట్ల ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకులు వీరేందర్ గౌడ్, కావూరి ప్రసాద్, యలమంచి ఉదయ్ కిరణ్, పట్వారీ శశిధర్, కట్ల శేఖర్ రెడ్డి, రాజధర్మ రెడ్డి, రాజి రెడ్డి, బిఎస్ఎన్ సాయి, రాంచందర్ గౌడ్, వాసు, సంగమేష్, రమేష్, శ్రీనివాస్ ముదిరాజ్, బలింగ్ సురేష్ గౌడ్, సాయి యాదవ్, ప్రియదర్శిని, దివాకర్ రెడ్డి, రవి కుమార్, రత్నాచారి, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, సతీష్, కామినేని వాసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## - మిశ్రమ బడ్జెట్ - బడ్జెట్ కేటాయింపుల పై సిపిఐ శాసనసభా పక్షం నేత కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా మిశ్రమంగా ఉందని సిపిఐ శాసనసభా పక్షం నేత కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శుక్రవారం రాష్ట్ర బడ్జెట్ ఆయన స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రం మొత్తంగా రూ. 8.64 కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. దీంతో పాటు మరో రూఒక లక్ష కోట్ల రూపాయల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఆ లెక్కలు ఈ బడ్జెట్ చూపించలేదని పేర్కొన్నారు. ఇంత డబ్బు ఎలా తీసుకువస్తారనేది పెద్ద ప్రశ్న? ఈ దశలో బడ్జెట్ ప్రవేశపెట్టడం అంటే కత్తి మీద సాము లాంటిదని, ఎవరూ కూడా చేయగలిగిందేమీ లేదన్నారు. ఉన్న దాంట్లో కొంచెం కష్టమైన, క్లిష్టమైన స్థితిలో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చేదు, తీపిల మిశ్రమంగా భావిస్తున్నామని చెప్పారు. గతంలో ఏ వస్తువు పైనా ఎంతెంత పన్నులు పెంచేది అనేది మనకు తెలిసేది కానీ, జిఎస్ వచ్చిన తర్వాత ఇప్పుడు తెలియడం లేదని, మనకు తెలియకుండానే మన రక్తం తాగేస్తున్నారని విచారణ వ్యక్తం చేశారు. అందువలన ఈ బడ్జెట్ మంచిదా, చెడ్డదా చెప్పడానికి లేదన్నారు. ఈ బడ్జెట్ 1 కోటి 50 లక్షల కుటుంబాలకు కుటుంబ జీవిత భీమా సౌకర్యం కల్పించడం మంచి పరిణామమని, కుటుంబంలోని ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా వస్తుందని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామనడం మంచి పరిణామమని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు అందించి, నగదు రహిత వైద్యం సౌకర్యం కలించడంతో 23.5 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే పెన్షనర్లు, ఉద్యోగులకు ప్రమాదం జరిగితే రూ. 1.20 కోట్ల భీమా వర్తింపజేయడం, 60 సంవత్సరాలు నిండిన తర్వాత సహాజ మరణం పొందితే రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించడం ఆ కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.




### విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి..

విద్యా రంగానికి సంబంధించి పాత బడ్జెట్ పోల్చితే ఏమి మెరుగు లేదని కూనంనేని సాంబశివరావు అన్నారు. గత బడ్జెట్ విద్యకు 7.57 శాతం నిధులు కేటాయిస్తే, ఈ బడ్జెట్ 8.22 శాతం కేటాయించారని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ విద్యకు కనీసం 20 శాతం అయిన నిధులు కేటాయించాలని విద్యావేత్తలు చెబుతున్నారనీ, కానీ విద్య, వైద్య రంగాల్లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఫెయిల్ అయిందని భావిస్తున్నామన్నారు. హైదరాబాద్ ఉన్నత విద్య, స్పోర్ట్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి వాటిపై కొంత ఫోకస్ పెడుతున్నారు, కానీ కింది స్థాయికి వెళితే మాత్రం యూనివర్సిటీలలో కనీసం ప్రొఫెసర్లు, టీచర్లు, లెక్చరర్ల నియామకం కూడా చేపట్టడం లేదన్నారు. ఔట్ ఉద్యోగుల పేరుతో నెట్టుకొస్తున్నారు, అందువల్ల విద్యరంగంలో ప్రమాణాలు పడిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు.

### వైద్య రంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి..

వైద్య రంగానికి సంబంధించి బడ్జెట్ 4.2 శాతం మాత్రమే నిధులు కేటాయించారని, కనీసం 10 శాతం అయిన కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా చూస్తే బడ్జెట్ కొన్ని మంచిగా ఉన్న, కొన్ని అంశాలు ఇంకా దిగజారుడుగానే కనిపిస్తున్నాయన్నారు. ‘గత బడ్జెట్ 3.04 లక్షల కోట్లు అయితే, రివైజ్ దాంట్లో రూ. 2. 81 కోట్లు తీశారు. అంటే రూ. 22 వేల కోట్లు ఖర్చు చేయలేదు. మార్చి 31 వ తేదీ వరకు మొత్తంగా క్లారిటీ వస్తుంది. ప్రస్తుత బడ్జెట్ రూ. 3.24 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఇందులో మళ్లీ అప్పు దాదాపు రూ.58 వేల కోట్ల బడ్జెట్ లోటు చూపిస్తున్నారు. అంటే మళ్లీ అప్పు చేయాల్సిందే. గత బడ్జెట్ రూ. 22 వేల కోట్లు తగ్గినట్టుగానే ఈ బడ్జెట్ కూడా సుమారు రూ. 40 వేల కోట్లు తగ్గే అవకాశం ఉంది. అంటే ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ ఆడంభరంగా అంకెల్లో కనిపించే బడ్జెట్, వాస్తవికంగా వచ్చే సరికి డబులు సరిపోవట్లేదు. ఈ బడ్జెట్ పేద వారి ప్రస్తావన ఎక్కడ కనిపించలేదు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆర్ ఉద్యోగులు, జర్నలిస్టులు, కాంట్రాక్టు కార్మికులు, జెన్ సింగరేణి, జర్నలిస్టుల ప్రస్తావన లేకపోవడం దారుణం. పాత బడ్జెట్ యధాతథంగా కొత్త బడ్జెట్ ఎక్కించారు. కొద్దిగా పెంచుకుంటూ వెళ్లారు. కానీ, పైన పేర్కొన్న వారి పరిస్థితి ఏంటి? పరిష్కారం ఎలా? అని ప్రశ్నించారు. గత బడ్జెట్ ఇందిరమ్మ ఇండ్లకు రూ. 14 వేల కోట్లుగా కేటాయించారు. కానీ, ప్రస్తుతం రూ. 7 వేల కోట్లు కేటాయించారు. అంటే సగానికి సగం కోత విధించారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా గతేడాది 4.50 లక్షల ఇళ్లు ఇచ్చారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. ఇప్పుడు 3,500 ఇళ్లు ఉంటాయా? లేక పాత వాటికే ఖర్చు పెడతారా? ఈ చర్యలతో ప్రభుత్వం చాలా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అంతిమంగా రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడాలంటే కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా కచ్చితంగా అవసరముంది. లేకపోతే ‘చల్తీ కా నామ్ గాడీ తరహాలో ప్రభుత్వ పరిపాలను సాగుతుంది’ అని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రధాన రంగాలకు మొండి చేయి

### - బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధాన రంగాలకు మొండి చేయి చూపారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతగా దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి యేటా కనీస పెరుగుదల -నమోదు కావాలని పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఇలా జరగాల్సి ఉన్నా అది జరగ లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి -సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిగే పరిస్థితి కనిపించడం లేదని సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ బడ్జెట్ తర్వాత ఖచ్చితంగా పింఛన్లు పెరుగుతాయని ప్రజలు ఆశించారని కానీ కేటాయింపులు చూస్తే పింఛన్ పెంపుదల లేదన్నారు. ఆర్టీసి, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తదితర విషయాల్లో ఈ బడ్జెట్లో సరైన రీతిలో కేటాయింపులు లేవన్నారు. అంకెలు గొప్పగా చెప్పినా, పది శాతం పెరిగిందని చెప్పినా నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం నాలుగు లక్షలు పైబడి చూపించారని కానీ అది వాస్తవానికి విరుద్ధంగా ఉందని సురేష్ తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా సెగ్గం రాజేష్ నియామకం




పెద్దపల్లి, మార్చి- 20, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు , మాజీ మాజీ ఎంపీటీసీగా, మున్సిపల్ ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు గెలుపుకు కృషిచేసిన సెగ్గం రాజేష్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియమించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తాను నియమానికి కృషి చేసిన రాష్ట్రఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టీపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని రాజేష్ తెలిపారు.

## కూచిరాజ్ పల్లిలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

### మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి

మంథని, మార్చి - 20 , నేటిశుభోదయ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపాలిటీ ఐదవ వార్డు కూచిరాజుపల్లి లో శుక్రవార మంథని మున్సిపాలిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వార్డులో రోడ్లపై ఉన్న చెత్త,చెదారం డ్రైనేజీలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై , బయట ఎవరు చెత్త వెయ్యకూడదని శానిటేషన్ సిబ్బంది వచ్చినపుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు గా వారికీ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎల్లంకి వంశీ, కుర్ర లింగయ్య, మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర,శంకర్ సీనియర్ నాయకులు అంబటి సత్యనారాయణ,కామని రమేష్,మాదేశీ పద్మ,నాగేల్లి జానీ తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు



మంథని , మార్చి -20 నేటి శుభోదయ: మంథనిలో సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పలు హోటళ్ళలో ఆకస్మిక తనిఖీలు చేయగా గృహ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 6 సిలిండర్లను సీజ్ చేసి 6 హోటళ్ల పై కేసులు నమోదు చేసినట్లు ఒక ప్రకటన లో అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో డి టి సి ఎస్ జి రవీందర్ రెడ్డి , సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ ఎం. వెంకట రాజిరెడ్డి , గిర్ధవార్ ఇ. అనిల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని మండలంలో రీడింగ్ ఛాంపియన్ పోటీల నిర్వహణ జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక



మంథని,మార్చి-20 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించిన 100 రోజుల రీడింగ్ క్యాంపెయిన్‌లో భాగంగా మంథని మండలంలోని పాఠశాలల్లో ప్రతిరోజూ పఠన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, వారి నైపుణ్యాలను వెలికితీయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ క్రమంలో రీడింగ్ ఛాంపియన్ పోటీలు మొదట స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో, అనంతరం మండల స్థాయిలో నిర్వహించారు. 1-2 తరగతులు, 3-5 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మంథని మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఆరెంద, జడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) మంథని, జడ్.పి.హెచ్.ఎస్ గుంజపడుగు, గవర్నమెంట్ హై స్కూల్ మంథని కాంప్లెక్స్‌ల నుంచి ఎంపికైన 16 మంది విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలు: 1-2 తరగతులు తెలుగు: పి. సానవి (ఎంపీపీఎస్ చిన్న ఓడాల) ఇంగ్లీష్: జి. చైత్ర (ఎంపీపీఎస్ ఎగ్లాస్పూర్) 3-5 తరగతులు తెలుగు: ఎన్. మోక్ష (ఎంపీపీఎస్ గర్ల్స్ మంథని) ఇంగ్లీష్: కె. నిత్విక్ (ఎంపీపీఎస్ ఎరుకలగూడెం) ఈ విజేతలు జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్ పోటీలకు ఎంపికయ్యారు. విజేతలకు మండల విద్యాధికారిని దాసరి లక్ష్మి, ఆరెంద స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు, గవర్నమెంట్ హైస్కూల్ మంథని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జె. సురేష్ కుమార్, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మంథని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా తెలుగు విభాగంలో కేశవులు (జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ మంథని), ఇంగ్లీష్ విభాగంలో రవీందర్ (జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ మంథని) వ్యవహరించారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు బోగే చంద్రశేఖర్, నారమల్ల లక్ష్మణ్, ఎర్రం రమేష్, కోట లక్ష్మణ్, లోకె రాజ్ పవన్, మద్ది రాము పాల్గొన్నారు. అలాగే సీఆర్పీలు మల్లన్న, స్వప్న, రాధిక, సుప్రజతో పాటు ఉపాధ్యాయులు హాజరయ్యారు.




## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### - మూడు దశల్లో అభివృద్ధి పనులు

హైదరాబాద్, నేటి శుభోదయ :::తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు.భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు.వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు.సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్ , శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌పోర్ట్ కొరియర్ సర్వీసులను ప్రారంభించిన

### వరంగల్,హనుమకొండ,డీసీసీ అధ్యక్షులు



వరంగల్ ప్రతినిధి : మార్చి 20 నేటి శుభోదయ :అంతర్జాతీయ పార్శిళ్లు లేదా పత్రాలను పంపే వ్యాపారాలు మరియు వ్యక్తులు, వీరికి కచ్చితమైన డెలివరీ సమయాలతో కూడిన నమ్మకమైన ఎక్స్‌పోర్ట్ కొరియర్ అవసరమని వరంగల్ హనుమకొండ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి లు అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో మెట్టుపల్లి రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోర్ట్ ఇంటర్నేషనల్ కొరియర్ (ఆర్ఆర్ గ్రూప్) సర్వీసులను వరంగల్, హనుమకొండ,జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి లు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ రెడ్డి విచ్చేసి వారితో పాటు కలిసి ఈ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అంతర్జాతీయ స్థాయిలో సరుకు రవాణా మరియు పత్రాల పంపిణీ వంటి సేవలు ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ఈ కొరియర్ సేవల ద్వారా వ్యాపారులు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారులు, పార్టీ కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి.. నిరుపేదలకు వరం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20:నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని,కుటుంబానికి ఎంతగానో ఆర్థికంగా తోడ్పడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామానికి చెందిన లబ్ధిదారులు దయ్యాల భాగ్యమ్మకు 55,000/- అలాగే యాసారం అనిత కు 23,000/- వేల చెక్కులను సర్పంచ్ బోకుల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజారోగ్య పరిరక్షనే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం చేయుంచుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి లింగయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు

**మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ లివైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి**



మంథని, మార్చి -20, నేటిశుభోదయ : మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్ పల్లి ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శంకర్ తండ్రి లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించగా కూచిరాజుపల్లిలో వారి ఇంటి వద్ద లింగయ్య పార్థివదేహానికి మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమార్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట కౌన్సిలర్ ఎల్లంకి వంశీ, కిషన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర-శంకర్, కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, రమేష్, జానీ, మాదేశి పద్మ తదితరులు ఉన్నారు.

## 25వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానిక కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ( వయసు 70 సం ) తెలిపారు . వారు లబ్ధిదారులుగా రావడం ఆ తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అద్దంకి వారి వీధిలో సొంత జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్ , రజియా అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్ల విస్తీర్ణ , ఇందిరమ్మ ఇల్లు , డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని మన ప్రియతమ మంత్రి తుమ్మల అంటే అభివృద్ధిని అన్నారు



## కొత్తూరు మున్సిపాలిటీలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

**ముస్లిం సోదరుల భక్తికి గౌరవం రంజాన్ పండుగ ఆనందం పంచిన కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్..**

**ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జండాగూడెం సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20:కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులకు మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జండాగూడెం సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో పవిత్రమైన ఉపవాస దీక్షలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా అల్లా భగవంతుని ప్రార్థిస్తూ ఉపవాసాలు ఉండటం వారి విశ్వాసానికి నిదర్శనం అని పేర్కొన్నారు.రంజాన్ పండుగ అనేది పవిత్రత, సహనం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. ఈ పవిత్రమైన పండుగను ముస్లిం సోదరులు పేదధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంట ఆనందాలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట సంతోషం నిండాలని, ప్రతి పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే తన లక్ష్యం అని అన్నారు.ముస్లిం సోదరుల ఐక్యత, భక్తి సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. అందరి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయాలని తాను కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు.

## గురుకుల పాఠశాలలకు మరియు ప్రజలకుగ్యాస్ కొరత లేకుండా చూడాలి

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్.**



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామం వద్ద ఉన్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ స్థానిక వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సూచన మేరకు సందర్శించి వైరా మండల ప్రజలకు మరియు వైరా మున్సిపాలిటీలోని ప్రజలకు గ్యాస్ సప్లై చేయటంలో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా వైరా మండలంలోని మరియు మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల అయిన టి ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల రెబ్బవరం నందుగల ఉన్న గురుకుల పాఠశాలలకు కచ్చితంగా గ్యాస్ సప్లై అందించాలని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని స్థానిక కళాశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక శాసనసభ్యులకు కోరగా వారి సూచన మేరకు గ్యాస్ గోడౌన్ సందర్శించి అక్కడ పనిచేస్తున్న అధికారులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తెలియజేశారు అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని మరియు వైరా మండల ప్రజలు కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ అప్లై చేయాలని ఆయన వారికి సూచించారు

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఅౌట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

**శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో .....**

**సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు న్యాయవాది**

మంథని , మార్చి -20 నేటి శుభోదయ:ఈనెల 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ....శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురూజీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించనున్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో అని రంగాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ బి సాయి ఫణి చంద్ర, డాక్టర్ డిడ్డి హరి ప్రకాష్, డాక్టర్ విశాల్ కుమార్ చితికేశి, డాక్టర్ నవ వికాస్ జూకంటి అండ్ టీం, డాక్టర్ శ్రీ వర్ధన్ జాస్తి, డాక్టర్ శ్వేత పెండ్యాల, డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్, డాక్టర్ నవ్య శ్రీ యనిగళ్ళ, డాక్టర్ గల్లా రఘు కిషోర్, డాక్టర్ వెలుగులేటి సాయి స్నేహిత లు పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మంథని పట్టణం లోని తమ్మ చెరువు కట్ట వీధిలో గల శ్రీ సీతారామ సేవా సదన్ వద్ద నిర్వహించనున్న ఈ ఉచిత మెగా క్యాంపు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ మెగా క్యాంపులో ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సదన్ నిర్వాహకులు కొల్లారము శ్రీనివాస్, శ్రీరశీభట్ల అంబరీష్, దుద్దిళ్ళ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బాయ్ బాయ్ చెప్పిన రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ

**సర్పంచ్ బాటలోనే ఉపసర్పంచ్ జింకల బసవయ్య, తదితర వార్డు సభ్యులు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామం నుండి భారీ చేరికలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20: షాద్ నగర్ నియోజకవర్గంలో నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీలో భారీ షాక్ ఎదురైంది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ జట్టులో చేరేందుకు ఓ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తదితర ముఖ్యులు ఉగాది వేల ముహూర్తం ఫిక్స్ చేసి కాసేపటి క్రితం పార్టీలో కలిశారు. నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ప్రస్తుత సర్పంచ్ గోవుల అంజమ్మ, ఉప సర్పంచ్ జింకల బసవయ్యల ఆధ్వర్యంలో పలువురు వార్డు సభ్యులు ముఖ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఉగాది వేల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలుసుకొని పార్టీలో చేరారు. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులను నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, మాజీ ఎంపీపీ ముఖ్య నాయకులు శివశంకర్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలతో సన్మానించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ గోవు అంజమ్మ పెద్దవారు కావడంతో ఎమ్మెల్యే ఆమె ఆశీస్సులు పొందడం విశేషం. పార్టీలో కాంగ్రెస్ పార్టీలోకి వార్డు సభ్యులు జింకల రామచంద్రి శ్రీనివాస్ రామసనీ చందు, కావలి అంజయ్య, శ్రీరాములు గోవు రవికుమార్ గోవు సుధాకర్ మరొకరు పార్టీలో చేరారు. వీరిని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పని అయిపోయిందని ఇంకా పార్టీని నమ్ముకుంటే చెదలు పట్టడం ఖాయమని ముందస్తుగా వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు ఆయా గ్రామాల అభివృద్ధి బాధ్యత నాదేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిపి శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, మాణిక్యం, కుమార్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.


# రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

**శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో**

**సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు న్యాయవాది**






మంథని , మార్చి -20 నేటి శుభోదయ:ఈనెల 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురూజీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించనున్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో అని రంగాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ బి సాయి ఫణి చంద్ర, డాక్టర్ డిడ్డి హరి ప్రకాష్, డాక్టర్ విశాల్ కుమార్ చితికేశి, డాక్టర్ నవ వికాస్ జూకంటి అండ్ టీం, డాక్టర్ శ్రీ వర్ధన్ జాస్తి, డాక్టర్ శ్వేత పెండ్యాల, డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్, డాక్టర్ నవ్య శ్రీ యనిగళ్ళ, డాక్టర్ గల్లా రఘు కిషోర్, డాక్టర్ వెలుగులేటి సాయి స్నేహిత లు పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మంథని పట్టణం లోని తమ్మ చెరువు కట్ట వీధిలో గల శ్రీ సీతారామ సేవా సదన్ వద్ద నిర్వహించనున్న ఈ ఉచిత మెగా క్యాంపు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ మెగా క్యాంపులో ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సదన్ నిర్వాహకులు కొల్లారము శ్రీనివాస్, శ్రీరశీభట్ల అంబరీష్, దుద్దిళ్ళ గణపతి తదితరులు పాల్గొన్నారు.


## గాలిగూడ గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకుందాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్“**

**కాంగ్రెస్ పార్టీలోకి గాలి కూడా సర్పంచ్, ఉప సర్పంచ్**

**జిల్లేడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో చేరికలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20 :గాలిగూడ గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ “వీర్లపల్లి శంకర్“ పిలుపునిచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరి కూడా మండలంలోని గాలి గూడెం గ్రామ సర్పంచ్ స్వప్న సత్యం, ఉపసర్పంచ్ బలరాం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్ లు ఇద్దరు పుచ్చుకున్నారు. ఇరువురిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మెడలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గాలి గూడ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ స్వప్న సత్యం, ఉప సర్పంచ్ బలరాం స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి కోసం గ్రామ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచ్ ఉప సర్పంచ్ రావడం ఎంతో సంతోషకరమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ తరాల కోసం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రాజు, ఘనపూర్ సర్పంచ్ శివ ఆంజనేయులు వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వర్షంతో భారీ నష్టం ఆందోళనలో రైతులు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మండలం**

(నేటిశుభోదయ)మార్చి 20.:భీంగల్ మండలం బాచన్పల్లి గ్రామంలో అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షం రైతులకు గట్టి దెబ్బతీసింది. పొలల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పూర్తిగా నేలమట్టమైంది. ఈ అకాల వర్షంతో పంట నష్టం వాటిల్లడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడ తిరిగి రాక పోవడంతో ఆర్థికంగా నష్ట పోయమని రైతులు శెట్టి నవీన్, మనోహర్, రాజు, శ్రీనివాస్, మెడపు సుదర్శన్, మేడపు గంగారం, బసరపు గంగారం, రవి, దొనకంటి రవీందర్, గణేష్, వన్నెల లక్ష్మి, నర్సయ్య, శ్రీకాంత్, చిన్నయ్య, తదితర రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవలని రైతులు కోరారు.

## అరెస్టులతో బిజెపి పోరాటాలను ఆపలేరు

**ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాం**

**బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి.**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20 : కాంగ్రెస్ వైఫల్యాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అరెస్టులకు పాల్పడడం హేయమైన చర్య అని బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా అడ్డగించిన రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను అసెంబ్లీపై ఎగరేయడానికి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మహేందర్ రెడ్డి తో పాటు కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అమ్డపురం రణధీర్ గౌడ్ ని అరెస్టు చేసి టానాకి తరలించారు.

## రామయ్య దర్శనానికి .. రండి.. దయచేయండి..

**హిందూ వాహిని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆహ్వానం..**

**మహనీయుడి శోభాయాత్రలో పాల్గొనడం అదృష్టం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 27న షాద్ నగర్ లొ శోభాయాత్ర..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 20 :రామన్న దర్శనానికి రండి.. దయచేయండి.. అంటూ షాద్ నగర్ హిందూ వాహిని ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామనవమి రోజున జరిగే శ్రీరామ శోభాయాత్రకు హిందూ వాహిని సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్లు రాజు నాయక్, జమాల్పూర్ చందు తదితరులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన చేత శ్రీరామ శోభాయాత్ర ఆహ్వాన పత్రాలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ హిందూ సంప్రదాయంలో శ్రీరామచంద్రుడికి ఒక ప్రత్యేకత ఉందని, అలాంటి మహనీయుడి శోభాయాత్రలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, కౌన్సిలర్లు సంతోషి బాయ్ చందూలాల్, రాజు నాయక్ తదితరులకు ఆహ్వాన పత్రాలు అందించారు. దువాహిని సభ్యులు చెట్ల వెంకటేష్, క్యామ మహేష్, సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, కమలాజి శ్రీనివాస్ చారి, గుండు అశోక్, గంగ్రాతి శివశంకర్, మంగ విజయ్, పసలోటి శ్రావణ్, గుడాల వెంకటేష్, అల్లాడి శ్రీను, మాడమోని మధు, రామకృష్ణ, దేవేందర్, అశోక్, తరుణ్, శ్రీకాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల యువతకు "పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తి,పునరుత్పత్తి సామర్థ్యం కోసం పోషణలో మెళకువలు";పోషణ విభాగం అధిపతి డా.డి నాగలక్ష్మి.



రాజేంద్రనగర్, మార్చి20 (నేటిశుభోదయ):పి.వి.నరసింహారావు తెలంగాణ,పశువైద్య విశ్వవిద్యాలయంలో పశువైద్య కళాశాల రాజేంద్రనగర్..పశుపోషణ విభాగం ఐసిఏఆర్ జాతీయ మాంస పరిశోధన స్థానం ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల యువతకు "పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తి,పునరుత్పత్తి సామర్థ్యం కోసం పోషణలో మెళకువలు"అనే అంశంపై ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో పశువుల ఉత్పాదకతను పెంచడంలో సరైన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను పోషణ విభాగం అధిపతి డా.డి నాగలక్ష్మి వివరించారు.ముఖ్యంగా పాడి పశువులకు అవసరమైన ఖనిజ లవణాలు,విటమిన్లు మరియు నాణ్యమైన మేత అందించడం ద్వారా పాల దిగుబడిని పెంచడమే కాకుండా,వాటి పునరుత్పత్తి సామర్థ్యాన్ని ఎలా మెరుగుపరచుకోవచ్చో శాస్త్రీయంగా వివరించారు. పశుపోషకులు ఆధునిక పోషణ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా ఎన్ నళిని కుమారి,డా జె నరసింహ,డా అలెగ్జాండర్,డా ఏ సుధీర్ బాబు,డా రామకృష్ణ సి.పాల్గొన్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు.




## జిల్లా కమిటీలతో కాంగ్రెస్ కు మరింత బలం

**జిల్లా సెక్రెటరీ లు గా ఏన్కూర్ మండలం నుంచి ప్రభావతి రెడ్డి ,సామేల్. నియామకం.**



ఏన్కూర్,( ఎమ్మెస్ గోపాలరావు నేటి శుభోదయ ప్రతినిధి) ::కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ పిసిసి కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా ఏన్కూరు మండలానికి చెందిన జిల్లా సెక్రెటరీ లు గా కొప్పుల ప్రభావతి రెడ్డి, తంబల సామేల్ ల కు పదవులు దక్కాయి . పార్టీ విధేయతల కు సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతనిస్తుంద ని అన్నారు. ఏన్కూర్ మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు .రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామేల్ లు ను శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా సెక్రెటరీసామేల్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, పువ్వాలా దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ , మేడ ధర్మారావు, కృష్ణ ప్రసాద్, వీరి ఆశీస్సులతో పదవి లభించినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టాన ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తానని, పార్టీకి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తానని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి పదవులు వస్తాయని అనటానికి ఇదొక నిదర్శనమని తెలిపారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు . కాంగ్రెస్ పార్టీలో బాధ్యతతో పనిచేస్తానని అన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సామెల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకల్లో
## తోకల శ్రీనివాస్ రెడ్డి సంబరాలు

రాజేంద్రనగర్,మార్చి 20 (నేటి శుభోదయ):ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాల




ఆశకిరణం..పేదల పెన్నిధి..రాష్ట్ర సాధనకై నిరంతరం కృషి చేసిన ఉద్యమ నాయకులు..తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ..బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు..మాల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగాలి వారి స్వగృహాన ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ బండ్లగూడ జహంగీర్ మున్సిపాలిటీ మండలం,డివిజన్ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో కలిసి బయలుదేరి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేవుణ్ణి చల్లని ఆశీస్సులు దీవెనలతో ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనసారా ఆకాంక్షించడం జరిగిందన్నారు.



## ముస్లిం సోదర,సోదరీమనులకు రంజాన్ శుభాకాంక్షలు

**– శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రంజాన్ పండగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ అంటే ఉపవాసాలు, దైవారాధన, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించడం అని అన్నారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ సామరస్యానికి,సుహృద్భావానికి, సర్వమానవ సమన్వత్వానికి కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అన్నారు."అల్లాహ్ ఆశీర్వాదాలు మీపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అదే విధంగా శుక్రవారం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజక బడ్జెట్ అని అన్ని వర్గాల ప్రజల అవసరాలు తీర్చే బడ్జెట్ అని అన్నారు. ఆర్థిక వ్యవస్థ పునర్జీవానికి పునాది వేసిందని,రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం పై దృష్టి సారించారని,డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని, విద్య, వైద్యం,వ్యవసాయ,ఇందిరమ్మ ఇండ్లు, ఆరు గ్యారంటీల అమలుకు పెద్దపీట వేశారని, ఎస్సీ, ఎస్టీ, బిసి ల సంక్షేమానికి కేటాయించారని అదే విధంగా పేద ప్రజలకు అండగా ఉండే విధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా రూపు దిద్దారని ఉద్ఘాటించారు.

## వడగండ్ల వర్షంతో భారీ నష్టం ఆందోళనలో రైతులు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 20.:భీంగల్ మండలం పల్లికొండ, బాచన్‌పల్లి గ్రామలలో అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షం రైతుల చేతికి వచ్చే పంట గట్టి దెబ్బతీసింది. పొలల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పూర్తిగా నేలమట్టమైంది. ఈ అకాల వర్షంతో పంట నష్టం వాటిల్లడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడ తిరిగి రాక పోవడంతో ఆర్థికంగా నష్ట పోయమని రైతులు శెట్టి నవీన్, మనోహర్, రాజు, శ్రీనివాస్, మెడపు సుదర్శన్, మేడపు గంగారం, బనరపు గంగారం, రవి, దొనకంటి రవీందర్, గణేష్, వన్నెల లక్ష్మి, నర్సయ్య, శ్రీకాంత్, చిన్నయ్య, తదితర రైతులు వాపోతున్నారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య తక్షణమే ఆయా గ్రామాల ఎఇవో అరవింద్ లతో పరిశీలించడం జరిగింది. 34 మంది రైతులకి గాను 68ఎకరాల (33%)పంట నష్టం వాటిల్లిందని ఈ పంట నష్ట పోయిన రైతుల నివేదికను జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంకు పంపించడం జరిగిందని తెలిపారు. రైతులు చేతికొచ్చిన పంటనేలకొరిగిందని బాధపడుతు తక్షణమే ఆదుకోవలని ప్రభుత్వంనికి రైతులు కోరడం జరిగింది.



# నాలుగో స్తంభానికే ద్రోహమా

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ పాలకుల కన్ను, జర్నలిస్టుల స్థలాలపైనేనా సొంతింటి కోసం కలం యోధుల పోరు కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్ ఆ హామీలు ఏమయ్యాయి పొంగులేటి జర్నలిస్టుల దీక్షా శిబిరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూటి ప్రశ్న**




ఖమ్మం, నేటి శుభోదయ :: సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్, గడిలా నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.




# నిరాశాజనక బడ్జెట్

**– ఖమ్మం జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవు**

**– సందిగ్ధంలో ఆరు గ్యారెంటీల అమలు**

**– సీతారామ ప్రాజెక్టు ఈ ఏడాదీ పూర్తయ్యే చాన్స్ లేదు**

**–సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: 2026-27 తెలంగాణ బడ్జెట్ రూ. 3,24,234 కోట్లపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త కేటాయింపుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు దక్కే వాటా తప్ప ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేకపోవటంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని నున్నా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బడ్జెట్ పై శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నామని ఈ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో సంక్షేమం, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని, ప్రజల ఆశలను నిరాశపరిచేలా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, బడ్జెట్‌లో సరైన ప్రణాళిక లేదని, భారీ అప్పులపై స్పష్టత లేదని, ఇవి ప్రజలపై భారాన్ని పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ఇది ప్రగతికి ప్రతిబంధకంగా మారుతుందని అభిప్రాయపడింది . "సూపర్ సిక్స్" గ్యారెంటీలపై అనుమానం నెలకొందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించలేదని, ఇది కేవలం మాయమాటల బడ్జెట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతున్నామని చెబుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మార్పులు లేవని, 2026-27 బడ్జెట్ అంకెలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు, వాస్తవిక అవసరాలకు ఈ బడ్జెట్ ఏమాత్రం అద్దం పట్టడం లేదని, బడ్జెట్ పద్దులు ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.196 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు. రవాణా, నీటిపారుదల, సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా నిధులు కేటాయించినట్లు మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బడ్జెట్లో నీటిపారుదల రంగానికి రూ.24వేల కోట్లు కేటాయించినా సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక ఊసు లేకపోవటంతో ఈ ఏడాది ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే స్థితి లేదని తెలిపారు. మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి గత బడ్జెట్లలో రూ.690 కోట్లు కేటాయించారు. అందులో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేసి కొంత మొత్తం పనులు పూర్తి చేశారు. ఈ వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రులు చెబుతున్నా దానికి ప్రత్యేక కేటాయింపులు అంటూ ఏమీ లేకపోవడంతో గోడ నిర్మాణం పూర్తవటంపై సందేహాలు నెలకొన్నాయన్నారు. కాంట్రాక్టర్ కూడా బిల్లులు సకాలంలో అందడం లేదని పనులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గత బడ్జెట్లో ఖమ్మం బైపాస్ రోడ్ లో మరో వంతెన నిర్మాణానికి రూ. 26 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని ఇప్పటికీ ఆ బ్రిడ్జి నిర్మాణ ఊసులేదని పేర్కొన్నారు. దీన్నిబట్టి బడ్జెట్లో నిధులు కేటాయించటం, కేటాయించకపోవడం వృత్తి అంకెల గారడీ తప్ప మరొకటి కాదని విమర్శించారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

**ఏప్రిల్ 2న మహానగరంలో భారీ ఎత్తున ర్యాలీ : బజరంగ్ దళ్,విహెచ్పి నిర్వాహకుల పిలుపు**




వరంగల్ ప్రతినిధి : మార్చి 20 నేటి శుభోదయ :హనుమాన్ జయంతి యాత్రను విజయవంతం చేయడానికి, వేలాదిమంది భక్తులు ఎరుపు వస్త్రాలు ధరించి, హనుమాన్ చాలీసా పఠిస్తూ, జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొనాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్పి),బజరంగ్ దళ్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. వచ్చేనెల ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా ఈ వేడుకలు జరగనున్నాయని వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విహెచ్‌పి నేతలు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ (విహెచ్పి),బజరంగ్ దళ్ నిర్వాహకులు మాట్లాడుతూ.వచ్చే నెల ఏప్రిల్ 2,న హనుమాన్ జయంతి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు రంగశాయిపేట నుంచి యాత్ర ప్రారంభమవుతుంది.నగరం గుండా సాగి హయగ్రీవాచారి మైదానం వద్ద ర్యాలీ ముగుస్తుందని వీర హనుమాన్ విజయ యాత్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.నగర హిందూ మవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా, ఉల్లాసంగా

**– అంగరంగ వైభవంగా శ్రేయస్ వన్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ – ఉర్రూతలూగించిన సునీత సినీ గేయాలు – సందడి చేసిన సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: వందనం గ్రామం రోడ్డులో గురువారం సాయంత్రం అద్భుతమైన వాతావరణంలో శ్రేయస్ ఫ్యూచర్ సిటీ డెవలపర్స్ ఆధ్వర్యంలో "శ్రేయస్ వన్ సిటీ" బ్రోచర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగర అభివృద్ధికి నూతన దిశను సూచించే ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఉత్సాహభరితంగా, సందడిగా సాగింది.ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా సినీ ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత మెరుగులు చేకూర్చారు. యువత హృదయాలను గెలుచుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులను అలరించారు. వారి సందడి, అభిమానులతో సెల్ఫీలు, నవ్వులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.అదే విధంగా, సినీ గాయని సునీత తన మధుర గాత్రం తో, సినీ గేయాలతో సభను ఉర్రూతలూగించారు. ఆమె పాటలకు ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రేయస్ వన్ సిటీ ప్రాజెక్ట్ ఆధునిక సదుపాయాలతో, నూతన జీవన విధానానికి తగిన విధంగా రూపుదిద్దుకుంటుందని నిర్వాహకులు శ్రేయాస్ శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్ నగర రూపకల్పనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం నగరంలో ఒక ప్రత్యేకమైన సంబరంగా నిలిచింది. ఉత్సాహం, వినోదం, అభివృద్ధి అన్నీ కలిసిన ఈ వేడుక హాజరైన వారందరికీ చిరస్మరణీయ అనుభూతిని అందించింది.

## వడ్డెబోయిన సారధ్యంలో 25వ డివిజన్ లో రంజాన్ తోఫాల పంపిణీ




ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ నాయకత్వం లో వడ్డెబోయిన నరసింహ రావు సారధ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ చే ముస్లిం సోదర సోదరిమణులకు ఇంటి ఇంటికి వెళ్లి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాల ముస్లిం మైనారిటీ వర్గాలకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తూ అందులో భాగంగా రంజాన్ పండగ సందర్భాన్ని పునస్కరించుకొని తోఫాలను డివిజన్ సభ్యులు ఇంటి ఇంటికి పంచడం ఎంతో సంతోషం అని అన్నారు. పంపిణీ చేసిన వారిలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధ, కృష్ణ, బండారు శ్రీనివాస్, డివిజన్ నాయకులు గోజే వీరన్న, అనిశెట్టి గిరి, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఎస్ కే ఖాజా, మొహమ్మద్ జానీ, డివిజన్ ముస్లిం సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి వార్షికోత్సవం



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన ఆర్ సి ఎం చర్చి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు విగ్నేష్ నాయక్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఇంకా మరింత అభివృద్ధి జరగాలని ప్రత్యేకంగా ప్రార్థన చేశారు. ఎమ్మెల్యే మరింత ఉన్నత పదవులు లభించి ప్రజాసేవకు అంకితం అవ్వాలని పాస్టర్లు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, లింగన్నపేట సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నూతన జిల్లా సెక్రటరీ సామెల్, మేడ ధర్మారావు, లెనిన్, చందమామ నరసింహారావు, పంతగాని నరేష్ ,శేఖర్, పాస్టర్లు పలువురు క్రైస్తవ సభ్యులు పాల్గొన్నారు .



## తిరుమల ప్రసాదాల స్వచ్ఛతకు భరోసా

### - దేశంలోనే తొలిసారిగా ఫుడ్ సేఫ్టీ ల్యాబ్

తిరుపతి, నేటి శుభోదయ ::: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ అంశం దేశవ్యాప్తంగా సృష్టించిన కలకలం నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లకు తావులేకుండా ఏపీ ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పటిష్ఠ చర్యలు చేపట్టాయి. శ్రీవారి ప్రసాదాల స్వచ్ఛతను కాపాడటమే లక్ష్యంగా దేశంలోనే తొలిసారిగా తిరుమలలో అత్యాధునిక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ) ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 21న ఈ ల్యాబ్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు, టీటీడీ, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ల సంయుక్త పర్యవేక్షణలో ఈ ల్యాబ్ రూపుదిద్దుకుంది. మొత్తం 12,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.19.75 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అదనంగా మరో రూ.60 లక్షలు ఖర్చు చేశారు. విశేషమేమిటంటే ఈ అత్యాధునిక ల్యాబ్‌ను కేవలం 9 నెలల రికార్డు సమయంలో పూర్తి చేయడం. ఈ ల్యాబ్ ఏర్పాటుతో ఇకపై ప్రసాదాల తయారీకి వాడే నెయ్యి, నూనె, పాలు, పప్పు దినుసులు వంటి ముడిసరకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించే అవకాశం ఉంటుంది.ఈ ల్యాబ్‌లో అత్యంత సూక్ష్మస్థాయి కల్తీని కూడా గుర్తించేందుకు వీలుగా ఎల్సీఎంఎస్, ఐసీపీ-ఎంఎస్, బాంబ్ కెలోరీమీటర్, అటామిక్ ఎబ్జార్షన్ స్పెక్ట్రోమీటర్ (ఏఏఎస్) వంటి అత్యాధునిక పరికరాలను సమకూర్చారు. వీటితో పాటు తాగునీటిలోని క్లోరైడ్, సల్ఫేట్ వంటి రసాయనాల శాతాన్ని కూడా కచ్చితంగా కొలవవచ్చు. ఈ ల్యాబ్‌లో రసాయన, మైక్రోబయాలజీ విభాగాలు ఉన్నాయి. త్వరలో వాసన, రుచిని బట్టి కల్తీని గుర్తించే ఈ-నోస్, ఈ-టంగ్ పరికరాలు మరో రెండు నెలల్లో ఈ ల్యాబ్‌కు మరింత ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రానుంది. టీటీడీ అభ్యర్థన మేరకు కేంద్రం రూ.3 కోట్లు మంజూరు చేయడంతో 'ఈ-నోస్', 'ఈ-టంగ్' అనే ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. ఈ పరికరాల ద్వారా నెయ్యి శాంపిల్‌ను పరీక్షిస్తే దాని వాసన, రుచి ఆధారంగా అది స్వచ్ఛమైనదా? లేక కల్తీ జరిగిందా? అనే విషయాన్ని క్షణాల్లో తేల్చేయవచ్చు. ఈ ల్యాబ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుండటంతో ఇకపై ప్రసాదాల నమూనాలను పరీక్షల కోసం బయటి ల్యాబ్‌లకు పంపాల్సిన అవసరం ఉండదు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టం కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా వైద్యాధికారి డా. ఉమాగౌరి



మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 9: మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సి. ఉమాగౌరి అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం1994, నియమాలు1996 అమలుపై సమీక్షతో పాటు కొత్తగా స్థాపించబడుతున్న కేంద్రాల అనుమతులపై చర్చించారు.అల్ట్రాసౌండ్, సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, చిత్రీకరణ కేంద్రాల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణ అంశాలను కూడా సమీక్షించారు. చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ సందర్భంగా డా. ఉమాగౌరి మాట్లాడుతూ, నమోదుకాని ప్రైవేటు ఆరోగ్య కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అబ్బాయి లేదా అమ్మాయి ఎంపిక పూర్తిగా నిషేధించబడిందని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టంలో పేర్కొన్న వైద్య అవసరాలకు తప్ప ఇతర ప్రయోజనాల కోసం నిర్ధారణ పరీక్షలు చేయరాదని సూచించారు.సమావేశంలో డాక్టర్ గురు భార్గవ్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ డి. స్వర్ణలత, కుమార కృప, హైమవతి తదితరులు పాల్గొన్నారు.


## నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా తెలుగు ఉగాది పంచాంగ శ్రవణం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరాభవ నామ ఉగాది సంవత్సరాది పర్వదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నేతాజీ నగర్. సుభాష్ చంద్రబోస్ నగర్ జంట అమ్మవారల దేవాలయంలో పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని నవగ్రహ పూజలు నిర్వహించారు. సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో శాంతియుతంగా ఐకమత్యంగా. గొడవలు శత్రుత్వం లేకుండా ప్రజలు పాడిపంటలతో అన్ని విధాల కృషి చేస్తూ సుఖంగా ఆనందంగా ఉండాలని ఆశీర్వదించాలని ప్రార్థించడం జరిగిందన్నారు.పరాభవ నామ సంవత్సరములో డ్రగ్స్ మత్తు పానీయాలకు చెడు వ్యసనాలకూ గురి కాకుండా సన్మార్గంలో ప్రజలు బ్రతకాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా కూర్చొని మాట్లాడుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర నాయకులు అవినీతిని నిర్మూలించే క్రమంలో పేదరికం అనే పదమే లేకుండా లంచగొండులు మోసకారులు లేని ప్రపంచం రావాలని అమ్మవారితో కోరుకొని పూజలు చేయడం జరిగిందన్నారు. పంచాంగ శ్రవణం కూడా బ్రాహ్మణోత్తములచే వినిపించడం జరిగిందన్నారు.బీసీ కులాల ఐక్యవేదిక కేవలం బీసీలకే కాకుండా ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాలైన రెడ్డిలు అయితే ఐకమత్యంగా ఈ కార్యక్రమంలో చిట్టెమ్మ.లాల్ రెడ్డి జమునారెడ్డి. సత్యమ్మ సుభాష్ ముదిరాజ్. వెంకన్న సాగర్ శర్మ. మహిపాల్ రెడ్డి. వెంకటేష్ మేస్త్రి తెలుగు సుభాష్ ముదిరాజ్ సంజు రెడ్డి మైపాల్ రెడ్డి మైపాల్ రెడ్డి మైపాల్ రెడ్డి, వెంకన్న కుమార్ నాయక్, మణికంఠ వెంకటేష్ మేస్త్రి జయ రెడ్డి సత్తెమ్మ సత్తెమ్మ . మణికంఠం. రాయుడు. నర్సింహా యాదవ్ కాలనీ పెద్దలు యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపునగర్ లో దారి ఆక్రమణ తహశీల్దార్, డిప్యూటీ కమిషనర్ లకు ఫిర్యాదు

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి మండల పరిధిలోని బాపునగర్ మరియు గోపినగర్ మధ్య గల ప్రభుత్వ దారిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. దీనిపై శుక్రవారం బాపునగర్



నివాసితులు శేరిలింగంపల్లి తహశీల్దార్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు.గత 60 ఏళ్లుగా ప్రజల రాకపోకల కోసం వినియోగిస్తున్న సుమారు 10 అడుగుల వెడల్పు గల రోడ్డును, కొందరు వ్యక్తులు అక్రమంగా గోడ నిర్మించి కేవలం 4 అడుగులకు కుదించేశారు. దారి ఇరుగ్గా మారడంతో కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయిందని, అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు.ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో దారి పూర్తిగా మూసుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, రోడ్డును పాత వెడల్పు ప్రకారం పునరుద్ధరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ కాలనీ నివాసితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ప్రపంచ జల దినోత్సవ అవగాహనపై గోడ పత్రిక ఆవిష్కరణ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో హఫీజ్ పేటలో గల జల మండలి జనరల్ మేనేజర్ కార్యాలయములో ప్రపంచ జల దినోత్సవ అవగాహనపై ముద్రించిన గోడ పత్రికను హైదరాబాదు మహానగర జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ఛీఫ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, 15వ డివిజన్ జనరల్ మేనేజర్ రమావత్ కృష్ణగార్లు ఆవిష్కరించి తదనంతరం వారు మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి వారు మార్చి 22వ తేదీని ప్రపంచ జల దినోత్సవముగా ప్రకటించి ప్రతి సంవత్సరం వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రకృతి ప్రసాదించిన నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడటమే ప్రధాన లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం నీరుప్రవహించే చోట - సమానత్వం వికసిస్తుంది రోజురోజుకూ భూతాపం పెరిగిపోతుంది. దానికి కారణం గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలతో పాటు, చెట్లను ఇష్టారీతిని నరకివేయడం, ప్లాస్టిక్ వినియోగం అధికమవడం, ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడటం వలన, భూగర్భ జలాలు కలుషితం అవడంవలన పర్యావరణంలో పెను మార్పులు సంభవించి, మంచు కొండలు కరగి సముద్ర జలాలలో కలవడం వలన, సముద్రమట్టం పెరగడంతో పాటు వరదలు, కరువులు, కొండచరియలు విరిగి పడడం వలన పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. ప్రపంచ నాగరికత అంతా నదీతీర పరీవాహక ప్రాంతాలలోనే యినుమడించింది అని అన్నారు.సకల జీవకోటికి గాలి తరువాత నీరే ప్రధానమయినది.ఒకవైపు జనాభా పెరిగిపోవడం, మరోవైపు భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటడంతో పారిశ్రామిక అవసరాలు కూడా పెరగడంతో ప్రపంచలో 80 దేశాలు త్రాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే త్రాగే నీరు, భుజించే ఆహారం, నివసించే ప్రదేశం మరియు వ్యక్తిగత పరిశుభ్రత ప్రధానమైనమి. ముఖ్యంగా చిన్నపిల్లలు అతిసార వ్యాధితో బాధపడుతున్నారు. అవన్నీ కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే జరుగుతున్నాయి. మనకు పూర్వము నుండి మనదేశంలో నీటి విలువ తెలుసు కాబట్టి నీటిని గంగమ్మ అని నదులు, చెరువులను, కాలువలను పూజలు పునస్కారాలతో గౌరవిస్తున్నాము. పరిస్థితులు ఇదే విధంగా ఉంటే నీరు లేని భూమి మరుభూమికన్నా భయంకరంగా ఉంటుంది. ఇప్పటికే మన గ్రామాలు, జిల్లాలు మరియు రాష్ట్రాల మధ్య నీటికొరకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది.భవిష్యత్తులో అందరికి పరిశుభ్రమైన త్రాగు, సాగునీరు మరియు యితర పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు కావాలంటే నీటిని పొదుపుగా వాడటం, వాడిన నీటిని తిరిగి వ్యవసాయానికి ఉపయోగించడంతో పాటు వ్యర్థాలను భూమిలోకి యింకకుండా చేయాలి. అలాగే యింకుడుగుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలి.చెట్లను విరివిగా పెంచాలి అని అన్నారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణతో పాటు యితర రసాయనిక పదార్థాలతో కలుషితం కాకుండా కాపాడుకోవడం వంటి చర్యలు చేపట్టాలి. ఇది ప్రభుత్వంతో పాటు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు అందరు కలిసి ఆచరిస్తేనే పర్యావరణ రక్షణతో పాటు సకల జనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేతా నీటి సంరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారబోయిన సదానంద్ యాదవ్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జి.వి.రావు, శివరామరెడ్డి, జనార్ధన్, ఉమా చంద్రశేఖర్ మరియు పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## తల్లి పేరనున్న భూమిని సమానంగా పంచాలి

### అన్నదమ్ముల సమస్యలోకి పొంగులేటిని, దయాకర్‌రెడ్డిని లాగొద్దు

### - తండ్రి పేరనున్న భూమిని కాజేసేందుకు యత్నం

### - మీడియా సమావేశంలో కొప్పుల రమేష్ అన్నదమ్ములు




ఖమ్మం, నేటి శుభోదయ ::: తల్లి పేరనున్న భూమిని ఆమె ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వారసులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కొప్పుల రమేష్, కొప్పుల నాగేశ్వరరావు, కొప్పుల జనార్దన్, కొప్పుల జైపాల్, కొప్పుల నాగేశ్వరరావు తండ్రి జైపాల్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంకు చెందిన వారు మీడియాతో మాట్లాడుతూ తీర్థాల రెవెన్యూలోని760 సర్వే నెంబర్‌లో కొప్పుల పేరమ్మ పేరు మీద ఉన్న 4.13 కుంటలు వెట్ట భూమిని కొప్పుల రామారావు తన భార్య సుధారాణి పేరు మీద, ఎకరం ఒక కుంట మాగాణిని అతని కొడుకు ప్రఫుల్లకుమార్ పేరు మీద దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఇది తెలుసుకున్న రామారావు తల్లి వీరమ్మ దానిని రద్దు చేయించి, తన ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వీలునామా రాసిందని, అఫిడవిట్‌లో పేర్కొందనితెలిపారు. కొప్పుల పుల్లయ్య పేరు మీద ఉన్న 5 ఎకరాల 32 కుంటల భూమిని అక్రమంగారిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రామారావు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇది అన్నదమ్ముల, పాలెభాగాల సమస్య అని అన్నారు. ఇందులోకి అనవసరంగా మంత్రి పొంగులేటిని, ఆయన క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి దయాకర్‌రెడ్డిని లాగుతున్నారని, ఇది సరి కాదని పేర్కొన్నారు. తమ సమస్యకు, పొంగులేటికి, దయాకర్‌రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి అంటే గిట్టని వారు కొప్పుల రామారావు, జగదీష్‌తోటి రాజకీయంగా పూయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.తమ సమస్యను తామే పరిష్కరించుకుంటామన్నారు. దీనికి రాజకీయం పూయవద్దని సూచించారు.

## పసిపాప గుండె ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 20 మార్చి 2026 : నేటి శుభోదయ:సిద్ధిపేట జిల్లా : పుట్టుకతోనే గుండె నొప్పితో బాధపడుతున్న అనమైన అనూష 13 నెలల పసిపాపకు గుండె ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి.సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన అనేమైన సరిత సిద్ధులు దంపతుల కుమార్తె అనూష 13 నెలల పుట్టుకతోనే గుండెలో మంచి రక్తం చెడు రక్తం ఒకే నాళాల్లో ప్రవహిస్తున్నాయని గుండె నిపుణులు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.వారు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించగా సుమారు రూ.6 లక్షల రూపాయలతో ఆపరేషన్ ఖర్చు అవుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు.తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉండగా అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి సహకారంతో... గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కొండపాక సత్యసాయి సంజీవని హాస్పటల్ అడ్మిట్ చేయించి, ఆపరేషన్ కు కావలసిన సదుపాయాలను వైద్యులతో మాట్లాడి అనమైన అనూష కి గుండె ఆపరేషన్ చేయించినారు. శుక్రవారం వారి స్వగ్రామానికి వచ్చి వారి బాగోవులను తెలుసుకోని వారి కుటుంబ సభ్యులకు నగదు రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అన్నారు.వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి,చిలుకూరి మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జెయమ్మ నాయకులు కేశమైన మహేందర్ వార్డు సభ్యులు జూపల్లి బంగారి మధు, నర్సింలు, గ్రామ నాయకులు స్వామి, సిద్ధులు, బాల్ రాజు, బాల్ నర్సింలు, సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

### - బిఆర్ఎస్ నాయకులు జుబేర్ పాషా

### వచ్చే ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్ సీఎం కావడం ఖాయం



గజ్వేల్ నియోజకవర్గం 20 మార్చి 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ ప్రజలకు బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు జుబేర్ పాషా హృదయపూర్వక ఈద్ ముబారక్ తెలిపారు. క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలలో కెసిఆర్ ఏ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేస్తూ మైనారిటీల అభివృద్ధి, రాష్ట్ర పురోగతి కేవలం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని జుబేర్ పాషా స్పష్టం చేశారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ దూరదృష్టి గల నాయకత్వం తెలంగాణకు వారి నాయకత్వం అవసరమని అన్నారు

## జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు దిశగా కీలక అడుగు సిబ్బందికి శిక్షణ



సంగారెడ్డి,మార్చి 20 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు శ్రీకారం చుట్టగా, సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రోగుల పూర్తి వైద్య వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు సంబంధించి డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సంగారెడ్డి డివిజన్‌లో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను ప్రారంభిస్తున్నామని, జీజీహెచ్, జోగిపేట్, పటాన్చెరు ఏరియా ఆసుపత్రులు, సదాశివపేట సీహెచ్సీతో పాటు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 పీహెచ్సీలలో సోమవారం నుంచి ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు.సంబంధిత సిబ్బంది తమ సిస్టమ్స్, మొబైల్ ఫోన్లలో అవసరమైన సాఫ్ట్‌వేర్ లేటెస్ట్ వెర్షన్‌లో ఉందో లేదో ముందుగానే



పరిశీలించాలని, అందరికీ లాగిన్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలన్నారు.జిల్లాలో అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్టును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ వసంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, స్పెషలిస్ట్ డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పేరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ప్రజలకు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు రంజాన్ మాసం మొదలైంది నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసి పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు మీ కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అల్లా మీకు తోడుగా ఉండాలని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో వైద్యారోగ్య శిబిరం సందర్శన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 20 నేటి శుభోదయ : ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు,క్రీడలు,ఇతర అంశాలపై చక్కగా దృష్టి సారించవచ్చని హితవు పలికారు.మాక్లూర్ మండలం దాస్ నగర్ వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.చెత్తాచెదారం,ఇతర వ్యర్థాలను రోజువారీగా తరలించేందుకు వీలుగా స్వచ్ఛ ఆటోను పాఠశాలకు పంపాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.గురుకులంలోని కిచెన్ ను,విద్యార్థినుల కోసం వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు.నాణ్యమైన సరుకులు,తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్



సందర్శించారు.వివిధ విభాగాల వారీగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ,చక్కటి ఆరోగ్యం కోసం ఆకు కూరలు,తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా,వెంటనే నిర్వాహకుల దృష్టికి తీసుకురావాలని,అశ్రద్ధ చేయకూడదని అన్నారు.సరైన ఆహార నియమాలను పాటిస్తూ,తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలని,సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు.ఎలాంటి ఒత్తిడి,ఆందోళనకు గురికాకుండా, వార్షిక పరీక్షలను ఆత్మవిశ్వాసంతో చక్కగా రాయాలని



సూచించారు.బాలికల భద్రత,రక్షణ,ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని,బయటి వ్యక్తులు ఎవరూ పాఠశాల లోనికి రాకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్వేత,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న,వైద్యులు సందీప్,శశిధర్,అరవింద్ తదితరులు ఉన్నారు.

